జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 16 మార్చి 2025 సంపుటి : 15 సంచిక : 192 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జనసేన పార్టీకి దిశదశ లేదు

- బాలినేని ఆస్తులు ఎక్కడ పోగొట్టుకున్నారో అందరికీ తెలుసు'
- పవన్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు
- చంద్రబాబుకు ఊడిగం చేయడానికే పవన్ జనసేన స్థాపించారు
- పవన్ ప్రజల కోసం పోరాడే వ్యక్తి కాదు.. కుటుంబం కోసమే పోరాటం చేస్తారు'
- "కాపు సామాజికవర్గంపై చంద్రబాబు అనేక దుశ్చర్యలు చేశారు
- జనసేన నిర్వహణను చూసేది చంద్రబాబే
- జనసేనలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు చంద్రబాబు మనుషులే.

ప్రజాజ్యోతి తాడేపల్లి

పిఠాపురం జయకేతనం సభలో పవన్ ఏం మాట్లాడారో ఆయనకే తెలియలేదని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. జనసేన పార్టీకి దిశదశ లేదని.. పవన్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబుకు ఊడిగం చేయడానికే పవన్ జనసేన స్థాపించారని.. పవన్ ప్రజల కోసం పోరాడే వ్యక్తి కాదు.. కుటుంబం కోసమే పోరాటం చేస్తారు" అంటూ అంబటి దుయ్యబట్టారు. "కాపు సామాజికవర్గంపై చంద్రబాబు అనేక దుశ్చర్యలు చేశారు. - మిగతా3లో





## భారత్‌కు ఆ రెండు టెస్లా కార్లు!

- సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు
- కార్ల విక్రయాలను ప్రారంభించడానికి సన్నాహాలు
- హెూమోలోగేషన్ అనేది.. ఒక వాహనం రహదారికి యోగ్యమైనది
- అమెరికన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తూనే ఉంది.

## యువరక్తం రావాలి

అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం

మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం

- దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం.
- రాజకీయాల్లోకి వచ్చే మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు..
- ప్రతి టీడీపీ కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలి
- తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నా
- అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలి
- గడిచిన ఐదేళ్లపాటు నాతో సహ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు
- టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది.



ప్రజాజ్యోతి పశ్చిమగోదావరి

ప్రతి టీడీపీ కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. ప.గో.జిల్లా తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.." గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్టంగా - మిగతా3లో




## నన్ను కూడా కొట్టారు.. ఏడు రోజులు జైలు తిండి తిన్నా

- అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగింది
- అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు
- మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదాలు ఇచ్చేవాళ్లం
- నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను
- అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు.



## 'రాహుల్‌కు వియాత్నాంపై అంత ఇంట్రెస్ట్ ఏమిటో?'

- రాహుల్ వియాత్నాం పర్యటనను ప్రధానంగా టార్గెట్ చేశారు
- వియాత్నాం పర్యటనలు పదే పదే చేయడంపై రాహుల్ గాంధీనే క్లారిటీ ఇవ్వాలంటూ ఎద్దేవా
- రాహుల్ పర్యటనపై బీజేపీ మరోసారి విమర్శల వర్షం

## ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం



- హిందీ తప్పనిసరి అని అందులో ఎక్కడా చెప్పలేదు: పవన్ కళ్యాణ్
- భాషా వివాదంపై స్పందించిన పవన్ కల్యాణ్..
- జయకేతనం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- సోషల్ మీడియాలో స్పందించిన జనసేనాని
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శలు

ప్రజాజ్యోతి అమరావతి

భాషా వివాదంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన పవన్.. ఒక భాషను బలవంతంగా విధించడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరికాదన్నారు. ఈ రెండూ భారత జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడవన్నారు. హిందీని ఒక భాషగా తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు పవన్. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 220 హిందీని అమలు చేయనప్పుడు.. దాని విధింపు గురించి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ఎందుకు అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇలా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, - మిగతా3లో




## ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం

- ఎంపీలు, ఎమ్మెల్యేలకు అవార్డులు!
- ఎంపీలు, ఎమ్మెల్యేలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమం
- ప్రజా సమస్యలపై అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేసే వారికి అవార్డులు
- పార్టీలకు అతీతంగా అవార్డుల ప్రదానం ఉంటుందన్న కూటమి ప్రభుత్వం

ప్రజాజ్యోతి అమరావతి

ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆసక్తికర నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఎంపీలు, ఎమ్మెల్యేలను మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎవరైతే ప్రజా సమస్యలు తెలుసుకుని వారి కోసం అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేస్తారో వారికి - మిగతా3లో



## పాకిస్థాన్‌లో ఆర్మీ కాన్వాయ్‌పై మరో దాడి

- చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ మార్గంలో ఆర్మీ కాన్వాయ్ లక్ష్యంగా దాడి
- పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించినట్లు సమాచారం
- గత 24 గంటల్లో ఇది రెండో దాడి

# 'ఏక్‌నాథ్ షిండే కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు'

**ముంబై:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఒకానొక సమయంలో కాంగ్రెస్ లో జాయిన్ అయ్యేందుకు మొగ్గు చూపారన్నారు శివసేన(యూబీటీ) నేత, ఉద్ధవ్ ఠాక్రేకు అత్యంత సన్నిహితుడు సంజయ్ రౌత్. ఆ విషయం తనతో పాటు కాంగ్రెస్‌లో కొంతమంది నేతలకు సైతం తెలుసంటూ ఎంపీ సంజయ్ రౌత్ నొక్కి మరీ చెప్పారు. ఈ క్రమంలోనే దివంగత కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్ తో ఏక్‌నాథ్ షిండే బేరసారాలు జరపారన్నారు. ఇప్పుడు ఆ విషయాన్ని చెప్పడానికి అహ్మద్ పటేల్ మన మధ్య లేరని, ఇంకో సీనియర్ నేత, మాజీ సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ కు ఈ విషయం తెలుసన్నారు. దీనిపై ఇంతకు మించి తాను ఎక్కువ మాట్లాడదలుచుకోలేదని స్పష్టం చేశారు సంజయ్ రౌత్. అయితే సంజయ్ రౌత్ కామెంట్లపై పృథ్వీరాజ్ చౌహాన్ ను మీడియా సంప్రదించగా, ఆయన మాట్లాడటానికి నిరాకరించారు. మరొకవైపు ఏక్‌నాథ్ షిండే కూడా



అందుబాటులో లేరు. ఇందులో వాస్తవం ఎంత ఉందో తెలియాలంటే ఏక్ నాథ్ షిండ్, పృథ్వీరాజ్ చౌహాన్ లు స్పందిస్తే గానీ క్లారిటీ రాదు. 2022లో శివసేన(యూబీటీ) నుంచి ఏక్‌నాథ్ షిండే దూరం కావడంతో పాటు ప్రత్యేక వర్గంతో మహాయుతి కూటమిలో జాయిన్ అయ్యారు. దాంతో శివసేన రెండు ముక్కలైంది. ఈ క్రమంలోనే మహారాష్ట్రకు ఏక్‌నాథ్ షిండే సీఎం అయ్యారు. ఆపై 2024లో మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంతో పాటు అందులో బీజేపీకి అత్యధిక సీట్లు రావడంతో దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అయ్యారు. ప్రస్తుతం ఏక్‌నాథ్ షిండే మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా ఉన్నారు. కొన్ని రోజుల క్రితం ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండేల మధ్య విభేదాలు వచ్చాయంటూ ప్రచారం జరిగింది. దీనికి బలం చేకూరుస్తూ ఏక్‌నాథ్ షిండే మీడియా ముఖంగా కొన్ని ఘాటు వ్యాఖ్యలు సైతం చేశారు. తన బలమేమిటో కొంతమంది తెలుసుకుంటే బాగుంటుందని వ్యాఖ్యానించారు. తన చరిత్ర ఏమిటో గతాన్ని అడిగితే చెబుతుందంటూ కూటా శివసేనను ముక్కలు చేసిన చరిత్రను చెప్పుకొచ్చారు. ఇదే వార్నింగ్ మహారాష్ట్ర బీజేపీకి కూడా పరోక్షంగా ఇస్తున్నారా? అని ఏక్‌నాథ్ షిండే వ్యాఖ్యల ద్వారా అనుమానం కల్గింది.

# హిందీపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు.. డీఎంకే నేతల రియాక్షన్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యల నేపథ్యంలో హిందీ భాషా వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే తాజాగా పవన్ వ్యాఖ్యలపై డీఎంకే ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హాఫీజుల్లా స్పందించారు. ఈ క్రమంలో తమిళనాడు ఎప్పుడూ హిందీని వ్యతిరేకించినట్టు కాదని, మేము వ్యతిరేకించేది ప్రజలపై హిందీ లేదా మరే ఇతర భాషను బలవంతంగా రుద్దొద్దని డాక్టర్ హాఫీజుల్లా అన్నారు. తమిళనాడు సుదీర్ఘ కాలంగా హిందీకి బలవంతపు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తోందన్నారు.

**అవగాహన లేనట్లు..**

ఈ నేపథ్యంలో భాషా విధానం, విద్యలో ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను ప్రోత్సహించేందుకు డీఎంకే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్రం హిందీని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తోందని, అయితే తాము దీన్ని నిరంతరం వ్యతిరేకిస్తున్నామని ఆయన చెప్పారు. హిందీని స్వేచ్ఛగా నేర్చుకోవాలనుకునే వారికి ఎలాంటి అభ్యంతరం లేదని, ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో తమిళనాడు భాషా విధానంపై పవన్ కల్యాణ్?కు సరైన అవగాహన లేనట్లు ఉందన్నారు.

**ఎలాంటి అడ్డంకులు లేవు..**

తమిళ సినిమాలు హిందీలోకి డబ్ చేయడం వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమేనని డీఎంకే నాయకులు అన్నారు. మూవీలు డబ్బింగ్ చేయడం ఒక వ్యాపార నిర్ణయం. కానీ భాషా విధానం ఒక సామాజిక, రాజకీయ అంశం. వీటిని కలిపి చూడటం తగదని హాఫీజుల్లా స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇష్టంతో హిందీ నేర్చుకోవాలనుకుంటే వారికి ఎలాంటి



అడ్డంకులు లేవన్నారు. కానీ, ప్రభుత్వం అనుసరిం చాల్సిన భాషా విధానం వేరుగా ఉంటుందని డీఎంకే తెలిపింది.

**హిందీకి వ్యతిరేకంగా..**

సీనియర్ డీఎంకే నాయకుడు టికెఎస్ ఎలంగోవన్ మాట్లాడుతూ తమిళనాడు భాషా విధానం చాలా కాలంగా స్థిరంగా ఉందని చెప్పారు. 1938 నుంచే తమిళనాడు హిందీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. 1968లో ద్విభాషా విధానం అమలులోకి వచ్చింది. పవన్ కళ్యాణ్ అప్పటికీ జన్మించలేదు కూడా. తమిళనాడు భాషా విధానంపై ఆయనకు అవగాహన ఉండకపోవచ్చని ఎలంగోవన్ వ్యాఖ్యానించారు.

**పవన్ వ్యాఖ్యలపై రియాక్షన్**

పవన్ కళ్యాణ్ ఇటీవల తమిళనాడు రాజకీయ నాయకులపై విమర్శిస్తూ, తమిళ సినిమాలు వాణిజ్య ప్రయోజనాల కోసం హిందీలోకి డబ్ చేయించుకోవడం అర్థం అయితే, అదే హిందీని వ్యతిరేకించడమంటే ఏంటని ప్రశ్నించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో డీఎంకే, ఇతర తమిళ రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు.

# డాన్స్ చేస్తావా? సస్పెండ్ చేయనా?

# పోలీసుకు తేజ్ ప్రతాప్ హుకుం

**పాట్నా:** హోలీ వేడుకలో ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజ్ ప్రతాజ్ యాదవ్ నిర్వాకం ఇప్పుడు బీహార్‌లో రాజకీయ వివాదమవుతోంది. హోలీ సెలబ్రేషన్స్ లో ఒక పోలీసును డాన్స్ చేయమని తేజ్‌ప్రతాప్ హుకుం జారీ చేసి, ఆయనను బెదిరించినట్టు వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో తేజ్ ప్రతాప్ స్టేజ్‌పై మైకు పట్టుకుని, కింద ఉన్న వారికి ఆదేశాలిస్తున్నారు. ఒక దశలో ఒక పోలీసును డాన్స్ చేయమని తేజ్‌ప్రతాప్ ఆదేశించి, అలా చేయకుంటే సస్పెండ్ చేస్తామంటూ బెదిరించారు. పాట్నాలోని తేజ్ ప్రతాప్ నివాసంలో జరిగిన హోలీ వేడుకలో ఈ ఘట్టం చోటుచేసుకుంది.

**జంగిల్ రాజ్‌కు తావులేదు: జేడీయూ**

తేజస్వి యాదవ్ చర్యపై జేడీయూ జాతీయ ప్రతినిధి రాజీవ్ రంజన్ మండిపడ్డారు. ఇవాళ బీహార్‌లో అలాంటి చర్యలకు తావులేదన్నారు. ''ఆటవిక రాజ్యం (జంగిల్ రాజ్) ముగిసింది. కానీ లాలూ పెద్ద కుమారుడి ప్రవర్తన చూడండి. పోలీసును డాన్స్ చేయమని, లేకుండా చర్య తీసుకుంటానని ఆయన ఆదేశిస్తున్నాడు. లాలూ కుటుంబం ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. బీహార్ మారింది, ఇలాంటి చర్యలకు ఎంతమాత్రం చోటులేదు" అని రంజన్ అన్నారు.

**ఇది ట్రయిలర్ మాత్రమే: బీజేపీ**

ఆర్జేడీ ఏ విధంగా చట్టరహిత పాలన సాగిస్తుందో, అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా



అన్నారు. ''తండ్రి లాగానే కొడుకు. ఇంతకు ముందు లాలూ ప్రసాద్ చట్టాన్ని గుప్పిట్లో పెట్టుకుని బీహార్‌ను జంగిల్ రాజ్‌గా మార్చారు. ఇప్పుడు అధికారంలో లేకపోయినా కూడా ఆయన కుమారుడు పోలీసులను డాన్స్ చేయమని ఒత్తిడి తేవడం, బెదిరించడం చేస్తున్నారు" అని మండిపడ్డారు. ఇది కేవలం ట్రయిలర్ మాత్రమేనని, ఒకవేళ ఆర్జేడీ అధికారంలోకి వస్తే చట్టాన్ని చెప్పుచేతల్లో పెట్టుకుని చట్టాన్ని అమలు చేసే అధికారులను కీలుబొమ్మలుగా మారుస్తుందని, అందుకే వారిని అధికారానికి దూరంగా ఉంచాలని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ నెలల్లో జరగాల్సి ఉన్నాయి.

## భారత్‌కు ఆ రెండు టెస్లా కార్లు!

టెస్లా భారతదేశంలో తన కార్ల విక్రయాలను ప్రారంభించడానికి సిద్ధమైంది. ఇప్పటికే దీనికి సంబంధించిన అన్ని సన్నాహాలు చేస్తున్న సంస్థ.. తాజాగా భారతదేశంలో రెండు ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల కోసం.. సర్టిఫికేషన్ - హోమోలోగేషన్ ప్రక్రియను ప్రారంభించింది. దేశంలో కార్లను విక్రయించే ముందు సర్టిఫికేషన్ - హోమోలోగేషన్ ప్రక్రియ తప్పనిసరి. కాబట్టి టెస్లా ఇండియా మోటార్ - ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో 'మోడల్ వై, మోడల్ 3' కార్ల హోమోలోగేషన్ కోసం రెండు దరఖాస్తులను సమర్పించింది. హోమోలోగేషన్ అనేది.. ఒక వాహనం రహదారికి యోగ్యమైనదని, భారతదేశంలో తయారు చేసిన లేదా దేశంలోకి దిగుమతి చేసుకున్న అన్ని వాహనాలకు నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉందని ధృవీకరించే ప్రక్రియ. కేంద్ర మోటారు వాహన నియమాలకు అనుగుణంగా ఉద్గారం, భద్రత, రహదారి యోగ్యత పరంగా వాహనం భారత మార్కెట్ అవసరాలకు సరిపోతుందని సంబంధిత శాఖ నిర్ధారించాలి. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద కార్ల మార్కెట్ అయిన భారతదేశంలో.. అమెరికన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తూనే ఉంది. దీనికి సంబంధించిన ద్వైపాక్షిక ఒప్పందాలు కూడా పూర్తయ్యాయి. కాబట్టి త్వరలోనే టెస్లా కార్లు ఇండియన్ మార్కెట్లో అమ్మకానికి రానున్నాయి. అయితే టెస్లా తయారీ ప్లాంట్ ఇండియాలో ప్రారంభిస్తారా?.. లేదా? అనేదానికి సంబంధించిన వివరాలు ప్రస్తుతానికి అందుబాటులో లేదు.



**టెస్లా ధరలు ఎలా ఉంటాయంటే?**

ప్రస్తుతం అమెరికాలో టెస్లా చౌకైన కారు.. 'మోడల్ 3' ధర ఫ్యాక్టరీ స్థాయిలో దాదాపు 35,000 డాలర్లు (సుమారు రూ. 30.4 లక్షలు). భారతదేశంలో దిగుమతి సుంకాలను 15-20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్ %ఽ% ఇన్సూరెన్స్ వంటి అదనపు ఖర్చులతో, ఆన్-రోడ్ ధర 40,000 డాలర్లు లేదా దాదాపు రూ. 35-40 లక్షలుగా ఉంటుంది. టెస్లా మోడల్ వై ధరలు రూ. 70 లక్షల నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు 2023లో 82,688 యూనిట్ల నుంచి 2024లో 20 శాతం పెరిగి 99,165 యూనిట్లకు చేరుకున్నాయి. టాటా మోటార్స్.. జేఎస్డబ్ల్యు ఎంజీ మోటార్స్ కంపెనీలు ప్రస్తుతం మార్కెట్ లీడర్లుగా ఉన్నాయి. లగ్జరీ ఎలక్ట్రిక్ వాహన మార్కెట్ కూడా ఈ సంవత్సరంలో అమ్మకాలలో పెరుగుదలను నమోదు చేసింది. 2024లో బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్ ఇండియా, వోల్వో కార్స్ ఇండియా, ఆడి, పోర్ష్ కంపెనీలు 2,809 ఎలక్ట్రిక్ కార్లను విక్రయించాయి. 2023లో ఈ అమ్మకాలు 2,633 యూనిట్లుగా ఉన్నాయి. మాత్రమే. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ ప్రకారం.. భారతదేశంలో ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వెహికల్ రిటైల్ అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగాయి.

## 'రాహుల్‌కు వియాత్నాంపై అంత ఇంట్రెస్ట్ ఏమిటో?'

**న్యూఢిల్లీ:** ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ వియాత్నాం పర్యటనపై బీజేపీ మరోసారి విమర్శల వర్షం కురిపించింది. ప్రత్యేకంగా న్యూ ఇయర్, హోలీ సమయాల్లో రాహుల్ వియాత్నాంకు వెళ్లడానికి కారణం ఏమిటో అని సెటైర్లు వేసింది. ఈ మేరకు బీజేపీ ఎంపీ రవి శంకర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ వియాత్నాం పర్యటనను ప్రధానంగా టార్గెట్ చేశారు. వియాత్నాం పర్యటనలు పదే పదే చేయడంపై రాహుల్ గాంధీనే క్లారిటీ ఇవ్వాలంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ తరచు వియాత్నాం అంటూ విమానం ఎక్కుతున్నారని, ఈ ఏడాది న్యూ ఇయర్ వేడుకలకే కాకుండా, ఇప్పుడు హోలీ సంబరాల సమయంలో కూడా రాహుల్ వియాత్నాంలోనే ఉన్నారన్నారు. రాహుల్ ఆ దేశ పర్యటనకు వెళ్లడానికి ఆంతర్యం ఏమిటో తెలుసుకోవాలని తమకు కూడా చాలా ఆతృతగా ఉందన్నారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు జాతీయ సంతాప సభ ఏర్పాటు చేసిన సమయంలో కూడా రాముల్ గాంధీ వియాత్నాంలోనే ఉన్నారు. అప్పుడు కూడా బీజేపీ విమర్శలు ఎక్కువ పెట్టింది. తమ నాయకుడు మన్మోహన్ సింగ్ సంతాప సభకు దూరంగా ఉండి రాహుల్ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడింది. ఈ జనవరిలో రాహుల్ వియాత్నాం పర్యటనకు వెళ్లిన సమయంలో బీజేపీ విమర్శించగా, కాంగ్రెస్ సంయమనం పాటించింది,. అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకడు హరీష్ రావత్.. రాహుల్ ను వెనకేసుకొచ్చారు. వియాత్నాం ఎకానామిక్ ఫ్రేమ్ వర్క్ ను స్టడీ చేయడానికి రాహుల్ అక్కడకు వెళ్లారంటూ చెప్పుకొచ్చారు.

## పాకిస్థాన్‌లో ఆర్మీ కాన్వాయ్ పై మరో దాడి

పాకిస్థాన్ లోని బలూచిస్థాన్ ప్రావిన్స్ లో పాక్ ఆర్మీపై మరోసారి దాడి జరిగింది. చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ మార్గంలో పాక్ బలగాలకు చెందిన కాన్వాయ్ లక్ష్యంగా శక్తివంతమైన బాంబు పేలుడు సంభవించింది. ఈ దాడిలో పెద్ద ఎత్తున మరణాలు సంభవించినట్టు సమాచారం. పాకిస్థాన్ బలగాలపై దాడి జరగడం గత 24 గంటల్లో ఇది రెండోసారి. హర్నైలో బాంబ్ డీఫ్యూజ్ స్క్వాడ్ రైల్వే ట్రాక్ ని క్లియర్ చేస్తున్న సమయంలో బాంబు పేలుడు జరిగింది. ఈ వారం ప్రారంభంలో బోలాన్ ప్రాతంలో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న రైలును బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) హైజాక్ చేసింది. 200కు పైగా పాకిస్థాన్ సైనికులు, ఐఎస్ఐ సిబ్బందిని బీఎల్ఏ బందీలుగా పట్టుకుంది. తమకు చెందిన ఖైదీలను పాక్ ప్రభుత్వం విడుదల చేయాలని, లేకపోతే అందరినీ చంపేస్తామని పాక్ ప్రభుత్వానికి అల్టిమేటం విధించింది. అయితే, తాము విధించిన గడువు ముగియడంతో... 214 మందిని చంపేశామని బీఎల్ఏ ప్రకటించింది.

## నన్ను కూడా కొట్టారు..

## ఏడు రోజులు జైలు తిండి తిన్నా




**గోలాఘాట్:** కాంగ్రెస్ హయాంలో ఒకప్పుడు అసోంలో తనకు ఎదురైన అనుభవాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గుర్తుచేసుకున్నారు. అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగిందని, ఏడు రోజుల పాటు జైలు తిండి తిన్నానని అమిత్‌షా చెప్పారు. అసోంలోని డెర్గావ్‌లో ''లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ"ని శనివారంనాడు ఆయన ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మిజోరంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు. "అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నన్ను కూడా కొట్టారు. అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు. మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదులు ఇచ్చేవాళ్లం. నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను. అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు. ఈరోజు అసోం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తోంది" అని అమిత్‌షా తెలిపారు. అసోం సీఎంగా హితేశ్వర్ సైకియా 1983-85, 1991-1996 వరకూ ఉన్నారు.

**పోరాట యోధుడు లచిత్ బర్ఫుకాన్**

మొఘులులకు వ్యతిరేకంగా విజయం సాధించడంలో అసోంకు సహకరించిన పోరాట యోధుడు లచిత్ బర్ఫూకాన్ అని, ఆయన పేరును పోలీసు అకాడమీకి పెట్టిన సీఎం హిమంత్ శర్మ అభినందనీయుడని అమిత్‌షా అన్నారు. లచిత్ బర్ఫూకాన్ అసోంకే పరిమితమైనప్పటికీ ఆయన బయోగ్రఫీ 23 భాషల్లో వెలువడి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. రాబోయే ఐదేళ్లలో లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ దేశంలోనే నెంబర్ వన్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి సర్బానంద్ సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు.

## గెలవక ముందు జనసేనాని..

## గెలిచాక 'భజన' సేనాని: ప్రకాశ్ రాజ్



**అమరావతి:** త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు డీఎంకే ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, నిన్న(శుక్రవారం) రాత్రి జనసేన జయకేతనం సభలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై నటుడు ప్రకాశ్ రాజ్ కౌంటర్ల మీద కౌంటర్లు ఇస్తున్నారు. తాజాగా, పవన్ గెలవక ముందు "జనసేనాని".. గెలిచిన తరువాత "భజన సేనాని" అంతేనా? అంటూ సెటైర్లు వేశారాయన. హిందీ వద్దంటూ దక్షిణాది రాష్ట్రాలకు మద్దతుగా పవన్ గతంలో చేసిన పోస్టులను ట్వీట్‌కి ప్రకాశ్‌రాజ్ జత చేశారు. "హిందీ భాషను తమిళనాడు ప్రజల మీద రుద్దకండి అని చెప్పడం ఇంకో భాషను ద్వేషించడం కాదంటూ అంతకుముందు మరో ట్వీట్ కూడా చేశారు ప్రకాష్‌రాజ్. "స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడుకోవడం" అని పవన్ కల్యాణ్ గారికి ఎవరైనా చెప్పండి ప్లీజ్..' అంటూ కామెంట్స్ చేశారాయన. కాగా, పవన్ కల్యాణ్ బహుభాష వ్యాఖ్యలపై డీఎంకే కూడా స్పందించింది. "మా వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇతర భాషలు నేర్చుకునేందుకు మేం వ్యతిరేకం కాదు" అంటూ డీఎంకే అధికార ప్రతినిధి సయీద్ హాఫీజుల్లా స్పష్టం చేశారు. తమిళనాడుపై హిందీని బలవంతంగా రుద్దుతున్నారని.. హిందీపై కేంద్రం తీరును తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.

# యువరక్తం రావాలి..

-మొదటిపేజీ తరువాయి

ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం.

**అందుకే పొత్తు..**

గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండు ఫైట్ చేయటం. నేను ఫైట్‌నే ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన



వాటిని సంక్షేమానికి వాడుతున్నాం.

**యువరక్తం రావాలి..**

టీడీపీ పదవులు ఇచ్చేటప్పుడూ రెండు విషయాలను గుర్తు పెట్టుకుంటుంది. అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం. మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం. కుటుంబ పెద్ద తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కుటుంబం అంతా నాశనం అవుతుంది. ప్రజల ఆమోదంతోనే ఎవరెవరికి ఏమి చేయాలనేది నిర్ణయిస్తా. ప్రతి క్యాడర్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలి. అలా కాకుండా పార్టీకి ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే ఒకటి రెండుసార్లు చూస్తా. తర్వాత పనిష్మెంట్ గట్టిగా ఉంటుంది. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్ట్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదే.

**మహిళలు సిద్ధంగా ఉండాలి..**

ఈసారి మహానాడు కడపలో పెడుతున్నాం. టీడీపీ పుట్టిన తర్వాత మొదటిసారి కడపలో పెడుతున్నాం. పార్టీని గెలిపించేది, నడిపించేది బలహీన వర్గాలు మాత్రమే. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురూ బలహీనవర్గాలకు చెందిన బీసీ నేతలే. పార్టీని నమ్ముకున్న టీడీపీ కుటుంబ సభ్యులందరినీ పైకి తీసుకురావడానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నా. పార్టీ సభ్యులు ఆఫీసుకి వస్తే సొంత బంధువుల మాదిరిగా అల్పాహారం, విందు ఇచ్చి పంపించే పార్టీ ఒక్క టీడీపీయే. నిన్న కన్నా నేడు ఇంకా బాగా పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా. అలాగే కార్యకర్తలూ సిద్ధంగా ఉండాలి. మీ మైండ్‌లో ఎప్పుడూ 2029 ఎన్నికలను గుర్తుపెట్టుకోవాలి. మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయి. ఇవాళ మగవారితో సమానంగా ఆడబిడ్డలూ పోటీపడే అవకాశం వచ్చిందని" చెప్పారు.


# జనసేన పార్టీకి దిశదశ లేదు

-మొదటిపేజీ తరువాయి

జనసేన నిర్వహణను చూసేది చంద్రబాబే. జనసేనలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు చంద్రబాబు మనుషులే. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఏమైంది?. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై పిఠాపురంలో పవన్ ఎందుకు మాట్లాడలేదు?. గతంలో బీజేపీ నేతలపై పవన్ అనేక విమర్శలు చేశారు. పవన్ ఊసరవెల్లిలా ప్రవర్తిస్తున్నాడు. రాష్ట్రంలో జనసేన నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారు. పవన్ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారు. కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకమని.. పవన్ ఆయన అన్నకు ఎమ్మెల్యే సీటు ఇప్పించుకున్నారు" అంటూ అంబటి రాంబాబు ధ్వజమెత్తారు.

**అధికారం కోసం పార్టీలు మారే వ్యక్తి బాలినేని..**

బాలినేని శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలకు అంబటి కౌంటర్ ఇస్తూ.. బాలినేని శ్రీనివాస్‌రెడ్డి చరిత్ర ఏంటి?. అధికారం కోసం పార్టీలు మారే వ్యక్తి బాలినేని.. ఆయన ఆస్తులు ఎక్కడ పోగొట్టుకున్నారో అందరికీ తెలుసు. జగన్ బొమ్మ పెట్టుకుని గెలిచిన బాలశౌరి కూడా ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. పవన్ కల్యాణ్ అసెంబ్లీకి రావటానికి 16 ఏళ్లు పట్టింది. అదికూడా అన్ని పార్టీలు కలిస్తేనే ఆ అవకాశం వచ్చింది.




వైఎస్ జగన్ ఢిల్లీని ఢీకొట్టి, పోరాటం చేసి పదేళ్లకే సీఎం అయ్యారు' అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. "టీడీపీ కోసం పుట్టిన పార్టీ జనసేన. చంద్రబాబును కాపులు నమ్మరు. కాబట్టి జనసేన పార్టీని పవన్ చేత ఏర్పాటు చేయించారు. జనసేనను నడిపేదంతా చంద్రబాబే. రెండు పార్టీల మద్దతుతో పవన్‌కు 21 సీట్లు వచ్చాయి. వాపును చూసి బలుపు అనుకుంటున్నారు. జనసేనలో ఉన్నవారంతా చంద్రబాబు మనుషులు, వైఎస్సార్‌సీపీ బహిష్కరించిన వారే

**బాలినేని కామెంట్స్ కు అంబటి కౌంటర్**

..రాష్ట్ర ప్రజలకు ఏం మేలు చేయబోతున్నారో చెప్ప లేదు. ఎర్రకండువా నుండి కాషాయ రంగు వేసుకునే వరకు పవన్ వచ్చారు. అసలు ఎప్పుడు ఏ వేషం వేస్తారో జనానికి అర్థం కావటం లేదు. ఏ వ్యూహం, సిద్ధాంతం లేకుండా మారిపోతున్న వ్యక్తి పవన్. జనసేన నేతలంతా ఇసుక, మద్యం దోపిడీలో మునిగి పోయారు. బియ్యం, విజిలెన్స్, దాడులు, డబ్బులు.. ఇదే పనిలో ఒక మంత్రి ఉన్నారు. ఇంత దోపిడీ చేస్తుంటే పవన్ ఏం చేస్తున్నారు? అధికారం, సినిమా గ్లామర్ ఉన్నందున జనం వస్తారు. అంతమాత్రానికే ఏదేదో ఊహించుకోవద్దు. పవన్ సీఎం అయ్యే అవకాశం లేదని కాపులకు సినిమా క్లయిమాక్స్ లో తెలుస్తుంది. నాగబాబుకు కొత్తగా ఎమ్మెల్సీ వచ్చేసరికి ఏవేవో కలలు కంటున్నారు. ఎన్నికలలో అవసరం తీరాక వర్మను తరిమేశారు. వర్మకి కనీసం మర్యాద అయినా ఇవ్వండి. పిఠాపురాన్ని మీ అడ్డా అనుకోవద్దు. ఉత్తరాది అహంకారం అంటూ అవకాశం వాద రాజకీయాలు చేయటం పవన్‌కే చెల్లింది" అని అంబటి రాంబాబు దుయ్యబట్టారు.

# ఖజానా నిల్.. బిల్లులు ఫుల్..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక శాఖతో తలెత్తిన వివాదం నేపథ్యంలో పలు అంశాలు తెరపైకి వచ్చాయి. బిల్లుల చెల్లింపుపై ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ విధానం అమలు చేయాలని కాంట్రాక్టర్లు మొదట్నుంచి డిమాండ్ చేస్తున్నారు.సీఎఫ్ఎంఎస్ విధానంలో అమలు చేస్తున్న విధానాల్లో లోపాలను కాంట్రాక్టర్లు ఎత్తి చూపుతుంటే తమ చేతుల్లో ఏముందని అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 7వేల మంది కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దాదాపు రూ.3వేల కోట్ల రుపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మార్చి నెలాఖరులోగా బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చేయడం కోసం బకాయిల్లో కొంత మేరకు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.ఏపీలో కాంట్రాక్టర్లు చేపట్టిన హై ఇంపాక్ట్ పనులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పనులు, పోలవరం పునరావాస కాలనీల నిర్మాణం, పీహెచ్‌సీల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు, కాల్వల మరమ్మతులు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, హౌసింగ్, డ్రైనేజీ వంటి పనులు కూడా చేశారు.గత ఐదేళ్లలో చేపట్టిన పనులతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 నెలలుగా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు కూడా భారీగా బకాయి పడ్డారు. నియోజక వర్గాల్లో అత్యవసరం చేపట్టాల్సిన పనుల్ని స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులతో ఆగమేఘాలపై పనులు అప్పగించి పూర్తి చేయించారు.బిల్లుల చెల్లింపు వ్యవహారంలో గత ఐదేళు ్లగా కొత్త పద్ధతులు మొదలయ్యాయి. ముందు పూర్తి చేసిన పనులకు ముందుగా చెల్లించే విధానానికి తిలోదకాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే పద్ధతి అనుసరిస్తున్నారు. బడా కాంట్రాక్టు సంస్థలకు మాత్రమే చెల్లింపులు చేస్తూ చిన్నాచితక కాంట్రాక్టర్లను వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎల్వోసిల నుంచి చెల్లింపుల వరకు కొందరికే ప్రాధాన్యత ఇవ్వడంపై కాంట్రాక్టర్లలో అసహనం నెలకొంది.ఈ క్రమంలో రాయలసీమలోని చిత్తూరు, కడప, పులివెందులలో చేసిన పనులకు బిల్లులు చెల్లించడం వెలుగు చూసింది. అయా ప్రాంతాల్లో చేపట్టిన పనుల్ని క్యాపిటల్ హెడ్స్ నుంచి నిధులు కేటాయించడంతో ప్రభుత్వం మారినా వాటికి నిధుల కొరత లేకుండా చెల్లింపులు జరిగిపోయినట్టు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆర్థిక శాఖ బాధ్యులు సూచించిన వారికి మాత్రమే చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో నష్టపోయినట్టే ఇప్పుడు కూడా చిన్న కాంట్రాక్టర్లు రోడ్డున పడుతున్నారని చెబుతున్నారు. కాంట్రాక్టర్లకు ఏప్రిల్ వరకు బిల్లులు చెల్లించలేమని ఆర్థిక శాఖ అధికారులు తేల్చి చెప్పడం కాంట్రాక్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది. అధికారుల వాదన మాత్రం మరోలా ఉంది. బిల్లుల చెల్లింపు ప్రాధాన్యతలు ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ఇందులో ఆర్థిక శాఖ పాత్ర నామమాత్రంగా ఉందని చెబుతున్నారు. బిల్లుల చెల్లింపు కోరుతూ ఆర్థిక శాఖకు కాంట్రాక్టర్లు వచ్చినపుడు కూడా ప్రభుత్వ పెద్దలను సంప్రదించాలని సెక్రటరీ సూచించినట్టు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి బిల్లులకు చెల్లింపుకు అనువుగా లేదని,ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు, తప్పనిసరిగా అమలు చేయాల్సిన పథకాలకు అతి కష్టమ్మీద నిధులు సమీకరిస్తున్నట్టు వివరించినట్టు చెబుతు న్నారు. కాంట్రాక్టర్ల సమస్యపై అధికారులకు సానుభూతి ఉన్నా ఖజానా ఉన్న పరిస్థితుల్లో చెల్లింపులపై సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని ఏపీ ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి.కొందరికే చెల్లింపులు జరుగుతున్నాయనే ఆరోపణల్ని కూడా ఆర్థిక శాక వర్గాలు తోసిపుచ్చాయి. ప్రాధాన్యత క్రమంలో అందరికి పెండింగ్ బిల్లుల్ని క్లియర్ చేస్తున్నట్టు చెప్పారు. 2014-19 మధ్య కాలంలో పెండింగ్ ఉన్న బిల్లుల్ని ఇప్పుడు క్లియర్ చేస్తున్నట్టు తెలిపారు. బిల్లులు ఎవరికి చెల్లించాలనే నిర్ణయం అధికారుల వద్ద ఉండదనే సంగతి కాంట్రాక్టర్లకు కూడా తెలుసని, ప్రభుత్వంతోనే ఈ వ్యవహారాన్ని తేల్చుకోవాలని సూచిస్తున్నారు.

## ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం

-మొదటిపేజీ తరువాయి

బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. "జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాషతో పాటు తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది. హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రకారం.. విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏదైనా రెండు భారతీయ భాషలను(తమ మాతృభాషతో సహా) నేర్చుకునే సౌలభ్యాన్ని కలిగి ఉంటారన్నారు. హిందీ వద్దనుకుంటే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలీ, మైతేయి, నేపాలీ, సంతాలి, ఉర్దూ లేదా మరే ఇతర భారతీయ భాషనైనా ఎంచుకోవచ్చన్నవారు. బహుళ-భాషా విధానం ఎంపికతో విద్యార్థులను ప్రోత్సహించడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశం గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడడానికి ఉపకరిస్తుందన్నారు. రాజకీయ ఎజెండాల కోసం నూతన విద్యా విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, పవన్ తన వైఖరిని మార్చుకున్నారని చెప్పడం సదరు వ్యక్తుల అవగాహనా రాహిత్యాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శించారు. జనసేన పార్టీ ప్రతి భారతీయునికి భాషాపరమైన స్వేచ్ఛ, విద్యా ఎంపిక సూత్రానికి కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం...

-మొదటిపేజీ తరువాయి

అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీలకు అతీతంగా ఈ అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపింది. ఏ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అయినా సరే ప్రజల వద్దకు వెళ్లాలని కోరింది. ఇలా ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజలకు మరింత దగ్గరవుతారని, ప్రజల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్‌కు వినిపిస్తారని భావిస్తోంది. ఇక ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పితే 'ఉత్తమ లెజిస్లేచర్', అదే పార్లమెంట్లో అయితే 'ఉత్తమ పార్లమెంటేరియన్' తరహాలో అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సభలో సభ్యుల పనితీరు, వారి ప్రవర్తనను పరిగణలోకి తీసుకుని అవార్డు అందజేయనుందని తెలుస్తోంది. కాగా, విజేతల ఎంపిక కోసం ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఎంపిక చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు అవార్డులు అందిస్తారని సమాచారం.

## 'కూటమి' వేధింపులు..
## గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు రాజీనామా



**గుంటూరు:** గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు రాజీనామా చేశారు. కూటమి సర్కార్ తనను ఎంతగానో అవమానించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "రాజీనామా పత్రాన్ని కలెక్టర్‌కు పంపా. నా ప్రమేయం లేకుండా స్టాండింగ్ కమిటీ పెడుతున్నారు. నా ఛాంబర్‌కు కూడా తాళం వేశారు. నెలరోజుల క్రితం జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల కోసం టీడీపీ నేతలు మా కార్పొరేటర్లను కొనుగోలు చేశారు. కార్పొరేటర్ల ఇంటికెళ్లి బెదిరించారు" అని మనోహర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈ నెల 17 తేదిన స్టాండింగ్ కమిటి సమావేశం నిర్వహిస్తున్నామని అధికారులు నాకు సమాచారం ఇచ్చారు. స్టాండింగ్ కమిటికి నేనే ఛైర్మన్‌ను. స్టాండింగ్ కమిటీలో ఏం ప్రతిపాదనలు ఉండాలి. ఎక్కడ పెట్టాలి. ఎప్పుడు పెట్టాలి అనేది నేను నిర్ణయించాలి. కానీ నాకు తెలియకుండా. నా ప్రమేయం లేకుండా స్టాండింగ్ పెడుతున్నారు. నా ఛాంబర్‌కు తాళం వేశారు. నేను ఛాంబర్‌కు వెళ్తే అధికారులు డ్రామాలు ఆడుతున్నారు. "గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నాటినుంచి ఇంత దారుణమైన అవమానం ఏ మేయర్‌కు జరగలేదు. నాపై కూడా కేసులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. వైఎస్ జగన్ దయవల్లే నేను మేయర్ అయ్యాను. పీవీకే కూరగాయలు మార్కెట్ పేరు మార్చితే చూస్తూ ఊరుకోం" అని మనోహర్ నాయుడు హెచ్చరించారు.

## నవనగరాల నిర్మాణాల పూజకు మోడీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓవైపు పోలవరం, రెండోవైపు అమరావతిని పరుగులు పెట్టించే పనిలో ఉంది. కేంద్రంలోని ప్రభుత్వ సహకారంతో నిధులకు కొరత లేకుండా చూసుకుంటూ గతంలో చేసిన తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడుతోంది. ఇప్పటికే ఫైనలైజ్ అయిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు సిద్ధమైంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసింది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించింది. ఇప్పుడు వివిధ దశల్లో ఆగిపోయిన నిర్మాణాలూ పూర్తి చేసేందుకు టెండర్లు పిలిచింది. గతంలో వివిధ సంస్థలకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలించింది. వాటిని ఫైనలైజ్ చేసింది. అమరావతి నిర్మాణంలో భాగంగా సగంలో ఆగిపోయిన బిల్డింగ్స్‌ను పూర్తి చేస్తూనే కొత్త నిర్మాణ పనులు చేపట్టనుంది. అందులో భాగంగా నవ నగరాల శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు చేయబోతోంది. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించబోతోంది. ఆయన ఇచ్చే షెడ్యూల్ ఆధారంగా ముహూర్తం ఖరారు చేయనున్నారు. నవనగరాల శంకుస్థానకు ఏప్రిల్ 15 నుంచి 20 మధ్య ప్రధానమంత్రి రానున్నారు. ఇంకా షెడ్యూల్ ఫైనల్ కాలేదు. ఒకసారి పీఎవో నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించనుంది. ఇప్పటికే ఈ విషయం గురించి చంద్రబాబు చూచాయిగా చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. క్యాపిటల్ సిటీలో నవ నగరాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం త్వరలోనే జరగనుంది. అయితే ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా నిర్వహించాని ఏపీ సర్కార్ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అయితే ఇందులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ.. ఏప్రిల్ 15 నుంచి 20 తేదీల మధ్య అమరావతికి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొదటిదశలో రాజధానిలో నిర్మాణాల కోసం, మౌలకి సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర సర్కార్ రూ.64,721 కోట్లు ఖర్చు చేయనుంది. ఇప్పటికే రూ.37,702 కోట్ల పనులకు టెండర్లు ఖరారు చేసింది. అయితే ఈ నిర్మాణ పనులను మిషన్ మోడ్‌లో చేపట్టేలా ప్రణాళికలు రెడీ చేస్తోంది. మార్చి 17న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది.అయితే ఈ సమావేశంలో వీటికి ఆమోదం లభించిన తర్వాత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అగ్రిమెంట్ లెటర్లు జారీ చేయనుంది. వర్క్ ఆర్డర్లు జారీ కాగానే ఏజెన్సీలు పనులు ప్రారంభించనున్నాయి. ఇదిలాఉండగా 2014లో చంద్రబాబు ఏపీకీ సీఎం అయినప్పుడు ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ వాటి పనులు మధ్యలోనే

ప్రజాజ్యోతి

## సంపాదకీయం

# ఉక్రెయిన్ శాంతి చర్చల పూర్వాపరాలు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఫిబ్రవరి 28న కలిసి వాగ్వాదానికి దిగి, వైట్‌హౌస్ నుంచి అర్థంతరంగా వెళ్లిపోయిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, సరిగా పది రోజుల తర్వాత ట్రంప్ ఉన్నతాధికారులతో సౌదీ అరేబియాలో సమావేశమై రష్యాతో కాల్పుల విరమణకు అంగీకరించారు. ఆయనకు అంతకన్న గత్యంతరం లేకపోయింది కూడా. ఆ పరిస్థితి ముందే తెలిసిన ట్రంప్‌తో పాటు, జెలెన్‌స్కీకి గట్టి మద్దతుదారులైన యూరోపియన్ దేశాలు, ఇతరత్రా మొత్తం ప్రపంచం కూడా అదే అభిప్రాయంతో ఉంటూ వచ్చింది. చివరకు సౌదీలోని జెడ్డా నగరంలో 11వ తేదీన చర్చలు జరగగా, అమెరికా, ఉక్రెయిన్ కలిసి అదే రోజున సంయుక్త ప్రకటన విడుదల చేసాయి. అందులో ఉన్నదేమిటి, దాని అర్థం ఏమిటి, ఆ ప్రకారం ముందుకుపోగల అవకాశాలేమిటన్నది ముందుగా చూసి, తక్కిన చర్చ తర్వాత చేయవచ్చు. ప్రకటన పాఠాన్ని పూర్తిగా గమనించినపుడు, అందులో ఈ ముఖ్యాంశాలు కనిపిస్తాయి. ఒకటి, శాశ్వత శాంతి దిశగా సాగే ప్రక్రియను ప్రారంభించేందుకు ఇది తగిన సమయం. రెండు, మధ్యంతరంగా 30 రోజుల పాటు కాల్పుల విరమణ వెంటనే జరగాలన్న అమెరికా ప్రతిపాదనను ఆమోదించేందుకు ఉక్రెయిన్ సంసిద్ధతను వ్యక్తపరచింది. విరమణను అన్ని పక్షాల అంగీకరంతో పొడిగించ వచ్చు. అయితే ఇదంతా రష్యా ఆమోదం, ఉక్రెయిన్‌తో పాటుగా ఏకకాలంలో ఆచరణపై ఆధారపడి ఉంటుంది. మూడు, శాంతి సాధనకు రష్యా కూడా ఇందుకు అనుగుణంగా స్పందించటమన్నది కీలకం అనే మాటను రష్యా దృష్టికి అమెరికా తీసుకువెళుతుంది. నాలుగు, ఉక్రెయిన్‌కు నిలిపివేసిన రక్షణ సహాయాన్ని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని అమెరికా వెంటనే పునరుద్ధరిస్తుంది. అయిదు, ఉక్రెయిన్ దీర్ఘకాలిక భద్రత కోసం శాశ్వత శాంతి సాధనకు అమెరికా, ఉక్రెయిన్‌లు చర్చలు ఆరంభిస్తాయి. శాంతి సాధన ప్రక్రియలో యూరోపియన్ దేశాలకు భాగస్వామ్యం ఉంటుంది. ఆరు, ఉక్రెయిన్‌లోని కీలకమైన ఖనిజాల వెలికితీత, వినియోగంపై సమగ్రమైన ఒప్పందం వీలైనంత త్వరలో జరగాలని ఇరుదేశాలు అంగీకరించాయి. ఆ క్రమంలో ఉక్రెయిన్ ఆర్థికాభివృద్ధి జరగటమేగాక, దీర్ఘకాలిక భద్రతకు హామీ ఏర్పడుతుంది. జాగ్రత్తగా పరిశీలించినపుడు దీనంతటిలో కొత్త ఏమీ కన్పించదు. సారాంశం మొత్తం ట్రంప్ గతంలో ప్రతి పాదించిందే. ఏ ఒప్పందమైనా, దాని అమలు అయినా రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకారంపైనే ఆధారపడి ఉంటుంది. రష్యా ఆక్రమణలో గల తమ భూభాగాలను తిరిగి ఇప్పించే హామీని ట్రంప్ లోగడ ఇవ్వలేదు, ఇప్పటికీ ఇవ్వటం లేదు. పైగా, వాటిని రష్యాకు వదలుకోక తప్పదన్న సూచన జెలెన్‌స్కీకి మొదటి నుంచి చేస్తున్నారు. వదలుకునేందుకు సిద్ధమన్నది జెలెన్‌స్కీ వైఖరి కూడా. తన యూరోపియన్ మద్దతుదారుల మాటా అదే. కనుక అందుకు అమెరికా, రష్యా, ఉక్రెయిన్ చర్చలతో ఆమోద ముద్ర పడుతుందనుకోవాలి. అయితే, ఏ భూభాగాలు అన్న ప్రశ్న సమస్యాత్మకం కావచ్చు. రష్యా ఆక్రమించిన క్రిమియాతో పాటు, తూర్పున రష్యన్ జాతీయులు మెజారిటీలో గల దోన్‌బాస్ ప్రాంతంలో అధిక భాగం వారికి స్వాధీనం అయినందున వాటిపై బేరసారాల ప్రసక్తి ఉండదు. కాని, మొత్తం దోన్‌బాస్‌ను తమ కివ్వవలసిందేనని అక్కడి రష్యన్ జాతీయులపై తీవ్రమైన అణచివేతలు జరుగుతున్నాయన్నది రష్యా పట్టుదల. ఈ ప్రశ్నపై రాజీ సాధ్యమా? అయితే, ఏవిధంగా? లేక అందుకోసం రష్యా తన యుద్ధాన్ని కొనసాగిస్తుందా? అన్నవి ప్రశ్నలు. మరొక భౌగోళికమైన ప్రశ్న, ఉత్తర సరిహద్దులోని రష్యా ప్రాంతమైన కుర్స్క్‌లో కొంత మేర ఉక్రెయిన్ ఆక్రమించుకోవటం. రష్యాతో చర్చలలో దానిని బేరసారాలకు ఉపయోగించటం ఉక్రెయిన్ పథకం. కాని అందుకు ససేమిరా అన్న రష్యా, అందులో సుమారు 70 శాతాన్ని ఇప్పటికే తిరిగి వశపరుచుకున్నది. అక్కడ ఇంకా మిగిలిన ఉక్రెయిన్ సేనలు రోజు రోజుకు బలహీనపడి ఉపసంహరించుకుంటున్నాయి. ఆ పరిస్థితిలో కుర్స్క్ విషయం అసలు చర్చలలోకి వచ్చేందుకైనా రష్యా అంగీకరించదు. అక్కడ రష్యా దాడులు గత పది రోజులలో ఉధృతం కాగా, ఏ దేశమైనా అట్లాగే చేస్తుందన్నది ట్రంప్ చేసిన వ్యాఖ్య. దానిని బట్టి జెలెన్‌స్కీకి కుర్స్క్ ఒక తరుపు ముక్క కాగలదేమో ఎవరైనా ఊహించవచ్చు.

యుద్ధంలో తాము స్పష్టంగా, ఇక తిరుగులేకుండా ఓడిపోతున్నట్లు కొన్ని మాసాల క్రితమే అర్థమైన జెలెన్‌స్కీ, ఉక్రెయిన్‌కు భవిష్యత్తు రక్షణలపైనే దృష్టిపెట్టి మాట్లాడటం మొదలుపెట్టారు. బైడెన్ అధ్యక్షునిగా ఉన్నంత కాలం అమెరికాతోపాటు యూరప్ ఎన్నెన్ని ఆయుధాలు, నిధులు అందజేసి రష్యా పై ఎన్ని ఆంక్షలు విధించినా ఉపయోగం లేకపోవటం ఇందుకు కారణం. ట్రంప్ రాకతో ఇక అన్ని ఆశలు ఆవిరయ్యాయి. తానింకా గెలవకముందు నుంచే యుద్ధానికి, జెలెన్‌స్కీకి వ్యతిరేకంగా మాట్లాడటం మొదలు పెట్టిన ట్రంప్, ఎన్నికైన తర్వాత మరింత తీవ్రంగా మాట్లాడారు. జెలెన్‌స్కీయే గాక, స్వయంగా తమ నాయకత్వాన గల నాటో దేశాల రాయబారులనూ తిరస్కరించారు. అదంతా ఫిబ్రవరి 28న జెలెన్‌స్కీతో ముఖాముఖి సమావేశంలో ప్రతిఫలించింది. ట్రంప్ తీరు పట్ల ఆయన, యూరోపియన్ నాయకుల నిరసనలైతే చాలానే వెలిబుచ్చారు గాని, చేయగలిగింది శూన్యమని ఉక్రెయిన్ అధ్యక్షునికి ఒక రోజైనా తిరగక ముందే బోధపడింది. నిజానికి ఆనాటి వాగ్వాద సమయంలో స్వయంగా ట్రంప్ "బేరసారాలు ఆడేందుకు మీ వద్ద ఏశక్తీ లేదు" (యూ డోంట్ హ్యావ్ ఎనీ కార్డ్) అని మీడియా సాక్షిగా హెచ్చరించారు. తను ఆ మాట అంతకు ముందు కూడా అన్నదే. పైగా, పుండు మీద కారం చల్లినట్లు, అటువంటి కార్డ్ పుతిన్‌కు ఉన్నాయన్నారు. భూభాగాలు వదలుకోవాలనటానికి అదొక కారణం. తన వైపునుంచి ఇంతకాలం ఏమీ చేయలేకపోయిన యూరప్, ఇపుడు సైతం నిస్సహాయంగా మాటలు జోరు చూపటం తప్ప ఏమీ చేయలేదన్నది అందరికీ తెలుసు. ఈ పరిస్థితులన్నింటి మధ్య జెలెన్‌స్కీ, తమ భవిష్యత్తు రక్షణమే హామీలిస్తే చాలుననటం మొదలుపెట్టారు. అటువంటివేమీ ఇవ్వలేమని ట్రంప్ స్పష్టం చేసిన ఫిబ్రవరి 28న ఆయనతో వాదనకు దిగి భంగపడ్డారు. చివరకు ఇపుడు జెడ్డాలో, అటువంటి హామీలు లేకుండానే శాంతి చర్చలకు సిద్ధపడి, కాల్పుల విరమణకు అంగీకరించారు. ఇందుకు సంబంధించి గమనించవలసినవి రెండున్నాయి. రక్షణ కోసం ప్రత్యక్ష హామీలు ఇచ్చేందుకు నిరాకరించిన ట్రంప్, ఉక్రెయిన్ తూర్పులోని ఖనిజ నిక్షేపాలను తమకు అప్పగించినట్లయితే వాటి తవ్వకం పనికోసం తామక్కడ ఉంటాం గనుక రష్యా దాడి చేయజాలదని, ఆ పనులు దీర్ఘకాలం పాటు సాగుతాయన్నపుడు అదే ఉక్రెయిన్‌కు రక్షణ కాగలదని ప్రతిపాదించారు. అనగా అటువంటి ఏర్పాటు పరోక్ష రక్షణ అవుతుందన్న మాట. ఈ నర్మగర్భ దౌత్యనీతిని గ్రహించని జెలెన్‌స్కీకి వైట్‌హౌస్ భంగపాటు తర్వాత అది అర్థమైనట్లున్నది. అందుకే అమెరికాతో ఖనిజ ఒప్పందానికి సిద్ధమని ఆ వెనుక ప్రకటించి ఇపుడు జెడ్డాలో సంసిద్ధత వ్యక్తపరచారు. ఆ విధంగా ట్రంప్ వ్యూహం సఫల మైంది. అదే విధంగా దీనంతటిలో ఉక్రెయిన్ నాటో సభ్యత్వ ప్రస్తావన లేకపోకపోవటం విశేషం. జెడ్డా ప్రకటనపై పుతిన్ స్వయంగా ఇంతవరకు స్పందించలేదు. అధ్యక్షుని స్థాయిలో అది జరగదు కూడా. జెలెన్‌స్కీ అంగీకరించినందున ఇక స్వయంగా తాను పుతిన్‌తో మాట్లాడగలనని ట్రంప్ చెప్పినందున, పుతిన్ అందుకోసం ఎదురు చూస్తుండవచ్చు. ఈ అంశాలపై ఇతరత్రా వారి మధ్య అవగాహన ఉండటం వేరే విషయం. అదట్లుంచి, సీనియర్ రష్యన్ అధికారులు గమనార్హమైన వ్యాఖ్యలు కొన్ని చేసారు. ట్రంప్ చర్యలు ఆశాజనకంగా ఉన్నా పూర్తి ఆశలు పెట్టుకోనక్కరలేదని, అంతా బెడిసిపోయినా అందుకు సిద్ధంగా ఉండాలన్నది ఒకటి. చర్చల అజెండాలు వాషింగ్టన్‌లో గాక యుద్ధభూమిలో సిద్ధమవుతున్నాయని, చివరకు ఏదైనా రష్యాకు ఆమోదయోగ్యం కావాలి తప్ప అమెరికాకు కాదన్నది మరొకటి. సమస్య పరిష్కారానికి తాము మొదటి నుంచి పేర్కొంటున్న షరతులలో ఎటువంటి మార్పు ఉండబోదనేది ఇంకొకటి. అదే సమయంలో రాజీలంటేనే కొంత ఇచ్చిపుచ్చుకోవలసి ఉంటుందని తమకు తెలుసునని కూడా వారంటుండటం విశేషం. ఆ ప్రకారం ఏమి జరగవచ్చు? పుతిన్‌తో ట్రంప్ సంభాషణ ఫలితంగా 30 రోజుల కాల్పుల విరమణ అమలుకు వచ్చిన పక్షంలో, ఆ కాలంలో ఏమి జరగవచ్చునన్నది ఆసక్తిగా వేచిచూడవలసిని విషయం. ఇటువంటి క్లిష్టమైన వివాదాలు నెల రోజులలో పరిష్కారమయేవి కావు గనుక, గడుపు పొడిగింపులు అనివార్యం కావచ్చు. మరొక వైపు ట్రంప్ వైఖరిపై కొన్ని సందేహాలకు ఆస్కారం కూడా ఏర్పడుతున్నది. జెడ్డా ప్రకటననే గమనిస్తే, ఒకవైపు కాల్పుల విరమణ అంటూనే ఉక్రెయిన్‌కు సైనిక సహాయ పునరుద్ధరణలోని ఉద్దేశం ఏమిటి? యూరోపియన్ దేశాలు, సైన్యాలు ఇవే రోజులలో తమ సైనికశక్తి బలోపేతం గురించి, ఉక్రెయిన్‌కు శాంతిదళాల పేరిట ఉమ్మడి సేనలను పంపటం విషయమై ముమ్మరంగా చర్చలు జరుపుతుండగా, యూరప్ సేనల మోహరింపు ఏ పేరిట జరిగినా తమకు ఆమోదయోగ్యం కాదని రష్యా స్పష్టం చేస్తున్నా

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం



అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు.వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. "మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.. "ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభ లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది." ఆయనదీక్షను చేపట్టాక... విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు. 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. " పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్ఆర్ గుప్తా మాటల్లో.. "మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము. అలాంటప్పుడు మనల్ని వాళ్లు వెళ్లిపొమ్మంటే ఎంత కష్టపడతామో.. వాళ్లను మనం వెళ్లిపొమ్మన్నా అంత కష్టపడతారు. అందువల్ల ఉమ్మడిగా నగరం చేస్తే బాగుంటుందన్నారు." "మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15-20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృధా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి." అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. "నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు" అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952) ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. "ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు". ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

# అలనాటి ఆకాశవాణి మేటి గాయకురాలు గోపాలరత్నం



శ్రీరంగం గోపాలరత్నం ఆకాశవాణి ద్వారా సమర్పిత భక్తిరంజని ద్వారా శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న అలనాటి మేటి సంగీతజ్ఞులు. కర్ణాటక శాస్త్రీయ సంగీత సభల ద్వారా, భక్తిరంజని ద్వారా, రేడియో నాటకాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు, శ్రోతలకు చిర పరిచితులు, విజయవాడ కేంద్రంలో దాదాపు 20 సంవత్సరాలు స్టాఫ్ ఆర్టిస్టుగా పని చేశారు. ఆ తర్వాత పదవీ విరమణ చేసి సికిందరా బాదు సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు. శ్రీరంగం గోపాలరత్నం (1939 – మార్చి 16, 1993) అలనాటి ఆకాశవాణిలో శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు. కూచిపూడి, యక్షగాన, జావళి, యెంకి పాటలు పాడడంలో ఆమెది అందె వేసిన చేయి. అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు మొదలైనవి ఆమె ఆల పించిన పాటల్లో ప్రాచుర్యం పొందినవి. 1992 లో ఆమెకు భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం లభించింది. ఆమె 1939 సంవత్సరంలో విజయ నగరం జిల్లా పుష్పగిరిలో వరదా చార్యులు, సుభద్రమ్మ దంపతు లకు జన్మించారు. ఆమె 1956లో సంగీతంలో డిప్లొమా తీసు కున్నారు . తల్లికి మేనమామ అయిన అప్ప కొండమాచార్యులు రాసిన రెండు హరికథలను పాలకొల్లు సభలో తొమ్మిదేళ్ళ వయసులో గానం చేయడం ద్వారా ప్రదర్శనలను ప్రారంభించారు. కవిరాయని జోగారావు ఆమెకు ప్రధాన సంగీత గురువు. ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీపాద పినాకపాణి వద్ద కూడా సంగీతాన్ని అభ్యసించారు. తొలిసారిగా విజయవాడ ఆకాశ వాణిలో 1957 సంవత్సరం నిలయ విద్వాంసురాలిగా చేరారు. అప్పటి నుండి రెండు దశాబ్దాల పాటు శాస్త్రీయ, లలిత సంగీత బాణీలతో శ్రోతలకు విందు చేశారు. ఎందరో ప్రముఖ సంగీత సాహిత్య ప్రముఖులతో కలిసి ఆమె ఎన్నో కార్యక్రమా లను సమర్పించారు. ఆమె కంఠం నుంచి అలవోకగా జాలువారిన అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు శ్రోతల హృదయాలలో చెరగని ముద్రలు వేశాయి. భామా కలాపం యక్షగానం, నౌకా చరితం ఆమె ప్రతిభకు నిదర్శనాలుగా నిలిచా యి. ఆమెకు అత్యంత కీర్తిని తెచ్చినది సంగీత ప్రధానమైన రేడియో నాటకం మీరాబాయి. ఆల్ ఇండియా రేడియోలో భక్తిరంజని కార్యక్రమాల్లో ఆమె భాగస్వామ్యం ఎన్నదగినది. అన్నమాచార్య కీర్తనలకు బాణీలు సమకూర్చారు. శ్రీ వేంకటేశ్వర వైభవం చిత్రంలోని ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటా పాట యావత్ ఆంధ్రదేశం వ్యాపించింది. ఈ గీతాన్ని రచించినది ఏడిద కామేశ్వర రావు. తిరుమల తిరుపతి దేవస్థానం 60లలో నిర్మించిన "శ్రీ వేంకటేశ్వర వైభవం" డాక్యుమెంటరీ చిత్రంలో ఈ పాటను ఉపయోగించారు. ఈ పాటను మోహన (హిందూస్తానీ: భూపాలీ) రాగం, తిశ్రగతి తాళంలో ప్రముఖ కర్ణాటక, లలిత సంగీత గాయని కుమారి శ్రీరంగం గోపాల రత్నం గానం చేయగా అనూహ్య ప్రజాదరణ పొందింది. బికారి రాముడు చిత్రంలో ఆమె పాడిన నిదురమ్మా నిదురమ్మా గీతం బహుళ పాచుర్యం పొందింది. సుబ్బశాస్త్రి' (1966) సినిమాలోని శ్రీరంగంలోని ప్రసిద్ధ కన్నడ సినిమా పాట కృష్ణాన కొలలిన కరే... అయిదు దశాబ్దాల తర్వాత కూడా కర్ణాటక అంతటా ప్రసిద్ధి చెందింది. మ్యూజిక్ ఎకాడమీ మదరాసులో 1960 దశకంలో పలు మార్లు పాడారు. శ్రీరంగం శాస్త్రీయ సంగీతం పాడినా, లలిత సంగీతం పాడినా, భక్తి గేయం పాడినా, నాటక, నాటికల్లో పద్యం చదివినా ఏ పాటైనా చివరకు మంగళ హారతి పాడినా పూర్తిగా అంకితమై, మమే కమై న్యాయం చేకూర్చే వారు. మైసూరు, బెంగుళూరు, కలకత్తా, నాగపూరు, సేతూర్ (కేరళ) తదితర పట్టణాలలో బహు కచేరీలు చేశారు. తిరువయ్యూరులో త్యాగ రాజోత్సవములో ... శ్యామ శాస్త్రులవారి గృహంలో కూర్చొని పాడినపుడూ ఓ రానుభూతి పొందానని చెపుతుండే వారు. కచేరీ జరుగుతుండగా ఉత్సాహం పట్టలేక 94 సంవత్సరాల సేకూర్ జమీందారు కంజీరా తీసికొని వాక చేరికి వాయించిన సందర్భం అనందభరితురాల్ని చేసిందని పదేపదే గుర్తు చేసుకుంటుండే వారు. ఆమె ఆకాశవాణి కళాకారిణిగా, హైదరాబాద్‌లోని ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1969లో తిరుమల - తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసు రాలిగా సేవలందించారు. 1977లో హైదరాబాదు లోని తెలుగు విశ్వ విద్యాలయం ఆవిర్భావంతో లలిత కళా పీఠానికి ప్రత్యేక అధికారిణిగా నియమితు లయ్యారు. ఆమె గాన కోకిలగా, సంగీత కళానిధిగా, సంగీత రత్నగా గుర్తింపు పొందారు. ఆమె 1979 మరియు 1980 మధ్య విజయ నగరం మహారాజా ప్రభుత్వ సంగీత మరియు నృత్య కళాశాల ప్రిన్సి పాల్‌గా పనిచేశారు. 1992లో భారత ప్రభుత్వం ఆమెను 'పద్మశ్రీ' గౌరవంతో సత్కరించింది. గానకళా తపస్విని గోపాల రత్నం 1993 మార్చి 16న పరమ పదించారు.

### కార్పొరేట్ విద్యా సంస్థల లాభాల కోసం ఉపాధ్యాయులను

# ఉసిగొల్పి విద్యార్థులను బలి చేయడం సరికాదు

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ




**బద్వేల్ మార్చి 15 (ప్రజా జ్యోతి న్యూస్)** సంవత్సరం పూర్తిగాక ముందే కార్పొరేట్ విద్యాసంస్థలు తమ స్కూళ్లలో చేరండి అంటూ మోసపూరిత వాగ్దానాలు ఇస్తూ తమ దగ్గర పని చేస్తున్న ఉపాధ్యాయులను టార్గెట్లు ఇచ్చి వీధి వీధిలో తిప్పడం ఎంతవరకు సమంజసమని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్,చంద్రమోహన్ రాజులు డిమాండ్ చేశారు. శనివారం వారు వారి పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ షెడ్యూల్ విడుదలైంది తప్ప ఇంకా పరీక్షలు పూర్తి కాకుండానే తమ కాలేజీల్లో చేరండి అంటూ తమ కాలేజీల్లో పనిచేస్తున్న సిబ్బందిని వీధులు వెంబటి గ్రామాల వెంబడి పర్యటనలు చేపిస్తూ వారికి టార్గెట్లు ఇచ్చి ఏదో ఒక రకంగా విద్యార్థులను మభ్యపెట్టి వారి తల్లిదండ్రులకు తమ కళాశాలాల్లో అందరికంటే ఎక్కువ నాణ్యమైన విద్యను బోధిస్తాం అందరికంటే తక్కువ ఫీజులు తీసుకుంటామ్, నీకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం అంటూ ప్రతి ఇంటి ఇంటికి వచ్చి మభ్యపెట్టి మరి అడ్మిషన్లు చేసుకుంటున్నారని, విద్యా సంవత్సరం మొదలైనప్పటినుండి ముందు చెప్పిన మాటలు మరచి రకరకాల ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేసుకుంటూ తల్లిదండ్రుల గౌరవాలను అవకాశంగా తీసుకుని వసూలు చేసే స్థాయికి ఈ ప్రైవేటు విద్యా సంస్థలు దిగజారాయని తక్షణమే వీటిని కట్టడి చేసే బాధ్యత విద్యా శాఖ మంత్రి మీద ఉన్నదని చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో తరగతులను బోధించాల్సిన ఉపాధ్యాయులు టార్గెట్ల పేరుతో ఇలా వీధులు వెంబటి గ్రామాలు వెంబడి తిరుగుతుంటే విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఏదైతే ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసిందో దాని ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలని అలాగే విద్యార్థులను వారి తల్లిదండ్రులను మభ్యపెడుతున్న సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల బయోడేటా మరియు వారి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు అడ్రస్ లు ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఏంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చంద్రమోహన్ రాజు, జకరయ్య. నియోజకవర్గ పార్టీ నాయకులు రామరాజు. జయరామరాజు. బాబు. జయపాల్ .నారాయణ. చంద్రపాల్. విజయరావు. ప్రసాదు. మనోజ్. శివరాం. సూరి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్






**పాతపట్నం మార్చి 15 ప్రజాజ్యోతి న్యూస్** పాతపట్నం నియోజవర్గ కేంద్రంలో మేజర్ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు, ఈ .సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. పట్టణా లు, గ్రామాలు,ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు, పార్కులు వంటి ప్రదేశాలలో పరిసరాల పరిశుభ్రత చేపట్టాలన్నారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది బహిరంగ ప్రదేశా ల్లో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలని, అందులో ప్రజలను, విద్యార్థులను భాగస్వాములను చేసుకోవాలని సూచించారు. ప్రతి శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం, మూడో శనివారం ప్రభుత్వం నిర్దేశించిన థీంతో కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. వినియోగదారులు రీయూజ్ కవర్లు,సంచులు వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. పబ్లిక్ టాయిలెట్ను శుభ్రంగా ఉంచాలని, అవసరమైన మరమ్మతులు నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మొక్కలు నాటాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# తోలాపిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**రూ.1.54 కోట్లతో రోడ్లు ,కాలువల నిర్మాణానికి శంకుస్థాపన**

**శంకుస్థాపన చేసిన సర్పంచ్ పప్పల చిన్నమ్మాయమ్మ**

**అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తాం : పప్పల రాధాకృష్ణ**




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తోలాపి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే, పియూసి చైర్మెన్ కూన రవికుమార్ చొరవ తో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రోడ్లు , కాలువల నిర్మాణాల కొరకు 24 పనులకు గాను మొదటి విడతలో రూ. 1.54 కోట్ల రూపాయలని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు స్థానిక సర్పంచ్ పప్పల చిన్నామ్మాయమ్మ , సర్పంచ్ ప్రతినిధి పప్పల రాధాకృష్ణ శంకుస్థాపన చేసి ,పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పప్పల రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందితే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ,అభివృద్ధి కొరకు తానెప్పుడూ సహకారం అందిస్తానని అన్నారు.గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయంలో గ్రామంలో పంచాయతీ నిధులతో పాటు , ప్రభుత్వ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న పనుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడంతో గ్రామం మరింత అభివృద్ధికి నోచుకుంటుందని తెలిపారు. గ్రామం ఎంత అభివృద్ధి చెందితే ప్రజలకు అంత మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మీసాల మన్మథ రావు ,మాజీ పి. ఎ.సి. ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి పప్పల అప్పలనాయుడు ,కార్యదర్శి జనార్ధన రావు , కూటమి నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతులు గాలి కుంటూ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి..



**పాతపట్నం మార్చి 15 ప్రజాజ్యోతి న్యూస్..** పాడి రైతుకు ఎంతో ఆర్థిక నష్టం కలిగిస్తున్న గాలికుంటు వ్యాధి పట్ల పాడి రైతులందరూ అవగాహన కలిగి ఉండాలని పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకు డాక్టర్ మంచు కరుణాకర్ రావు చెప్పారు. మండలంలో చంగుడి గ్రామంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువుల పాల ఉత్పత్తులు మరియు మాంస ఉత్పత్తు లు విదేశాలకు ఎగుమతి చేసుకొని అవకాశం లేకుండా పోతుందని తద్వారా జాతీయ మరియు రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోవడానికి ఇది ప్రధాన కారణం అవుతుందని చెప్పారు .కనుక అటువంటి వ్యాధి పట్ల పశుపోషకులు అందరూ అవగాహన కలిగి ఉండి తప్పనిసరిగా నాలుగు మాసాలు దాటిన దూడల నుండి ప్రతి పశువుకు ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల ఒకటో తారీకు నుండి 30 వ తారీఖు వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాతపట్నం మండలంలో నాలుగు టీములు బృందాలుగా ఏర్పడి ఈ టీకాల కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారము చేపడుతున్నట్లు చెప్పారు. నాలుగు మాసాల దాటిన దూడలకు ఒకసారి టీకా వేసి మళ్లీ ఒక నెల తర్వాత బూస్టర్ డోస్ వేయడం జరుగుతుందని చెప్పారు. బ్రూసే ల్ల టీకాలు కూడా నాలుగు మాసాల దాటిన ఆడదూడలకు ప్రతి గ్రామంలో వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొ రసవాడ పశువైద్యాధికారి డాక్టర్ పి అనిల్, చంగుడి పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి కోరాడ కాంతారావు, సచివాలయ సెక్రెటరీ రాజశేఖర్ పశువైద్య సహాయకురాలు కల్పన మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

### జ్యోతి క్షేత్రం లో కూలగొట్టిన భవనాలను పరిశీలించిన :విజయ జ్యోతి .



**బద్వేల్ మార్చి 15 (ప్రజా జ్యోతి న్యూస్)** గత కొన్ని రోజులుగా ప్రముఖ కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రాన్ని అటవీశాఖ అనుమతులు లేవని కూలగొట్టడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని దీనిని వెంటనే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి పేర్కొన్నారు.నేడు ప్రముఖ కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రంలో కూలగొట్టిన భవనాలను ఆమె పరిశీలించి, గొప్ప ఆధ్యాత్మిక గురువు కాశిరెడ్డి నాయన అని, చుట్టుపక్కల అనేక గ్రామాలలో అనేకమంది భక్తులను సంపాదించుకున్న ఘనత కాశిరెడ్డి నాయనకే దక్కిందని ఆమె కొనియాడారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలో ఉండి కూడా, అటవీ శాఖ అనుమతులు లేవని జ్యోతి క్షేత్రాన్ని పడగొట్టాలని చూడటం చాలా దారుణమని ఆమె అన్నారు. టైగర్ జోన్ పరిధి జ్యోతి క్షేత్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉందని, ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తే ఆ పరిధిలో రక్షణ గోడను నిర్మించుకునేందుకు దాతలే సిద్ధంగా ఉన్నారని ఆమె తెలుపుతూ! జ్యోతి క్షేత్రం పరిధి ఏ మేరకు ఉందో అంత స్థలాన్ని ప్రభుత్వం క్షేత్రానికి కేటాయించి, కూలదోసిన భవనాలను ప్రభుత్వమే తమ సొంత నిధులతో నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయ నిర్వహకులు చెన్నారెడ్డి, రమణారెడ్డి మరియు బయపు రెడ్డి లతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అటవీశాఖ అనుమతులు మరియు నిర్మాణ పనులు జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు డాక్టర్ అన్వర్, ఓ .బి. సి. బద్వేల్ నియోజకవర్గ చైర్మన్ గురప్ప. భాష ,ముజాహిద్, అష్రఫ్ అలీ ,సుమేర్.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్‌లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర..







**పాతపట్నం మార్చి 15, ప్రజా జ్యోతి న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతీ నెలలో మూడవ శనివారం పాఠశాల లలో నిర్వహించ వలసిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు స్థానిక ఆదర్శ పాఠశాల పాతపట్నం లో ప్రిన్సిపాల్ శ్రీమతి రత్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ముందుగా విద్యార్దులు, ఉపాధ్యాయులు అందరూ స్కూల్ అసెంబ్లీ లో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన అనంతరం విద్యార్థులకు చేతులు పరిశుభ్రంగా ఎలా ఉంచాలో వృక్ష శాస్త్ర ఉపాధ్యాయులు అప్పలరాజు డెమో ఇవ్వడం ద్వారా అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర రాలీ నిర్వహించి పరిసర ప్రాంత ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు ప్లాస్టిక్ ఉపయోగం వల్ల జరిగే అనర్ధాలు విద్యార్దులు కు వివరించి ప్లాస్టిక్ పునర్వినియోగం లో బాగంగా టీఎంఎఫ్ ప్లాస్టిక్ డబ్బాలను పూల కుండీలు గా మార్చి అందులో అలంకరణ మొక్కలు ను నాటించారు. విద్యార్దులు, ఉపాధ్యాయులు కలిసి తరగతి గదులు, ప్రయోగశాల లు, కళా ప్రాంగణము, ఆటస్థలం ను శుభ్రపర్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాద్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ పాఠశాలను పరిశుభ్రవంతంగా మార్చుకున్నారు

### పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి.





**పాతపట్నం మార్చి 15 ప్రజా జ్యోతి న్యూస్** 17వ తేదీ నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతవరణంలో, సజావుగా జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు పాతపట్నం మండల విద్యాశాఖాధికారి ఎ.గోవిందరావు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు పాతపట్నం మండలంలోని 6 పరీక్ష కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నాం 12.45 వరకు పరీక్షలుంటాయని చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 114 సెక్షన్ అమలు చేసి, సమీప ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని, పోలీస్ శాఖతో అవసరమైన బందోబస్తు ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. అన్ని చోట్ల త్రాగునీరు, ఫర్నిచర్ సౌకర్యాలు బాగున్నాయని ఆయన అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత







**ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలు పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలి**

**టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , సర్పంచ్ రేగిడి లక్ష్మీ**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించి ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , సర్పంచ్ రేగిడి లక్ష్మీ పిలుపునిచ్చారు. శనివారం నాడు పొందూరు మండల కేంద్రంలో ఈ. ఓ కింతలి మోహన్ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం నుండి స్థానిక మహారాజా మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ మార్కెట్ ఆవరణంలో వర్తక వ్యాపారస్తుల తో ప్లాస్టిక్ నిషేధం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి, పర్యావరణానికి ప్లాస్టిక్ వాడకం పెనుభూతం గా మారిందన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలు పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లకు ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యాగ్ లను వాడాలన్నారు.. ఈ సందర్భంగా శ్రీకాకుళం ఆడపిల్ల సేవా సొసైటీ చైర్మెన్ ,పొందూరు సచివాలయం మహిళా పోలీస్ మడ్డి లావణ్య తమ సొసైటీ తరఫున ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లకు బదులుగా రియూజబుల్ క్లాత్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేష్ రామానుజుల , ఏ.ఓ బీబీ మిశ్రా ,ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,వ్యవసాయ శాఖ సిబ్బంది వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఉద్యమంలా చేపట్టాలి..

**మంత్రి దుర్గేష్..**

**స్వచ్ఛ నిడదవోలు దిశగా అడుగులు..**

**ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పనిచేద్దాం..**

**నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మంత్రి..**

**ప్రతి గ్రామం స్వచ్ఛతతో ఫరిఢవిల్లాలి..**



**నిడదవోలు, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రతి గ్రామం స్వచ్ఛతతో ఫరిఢవిల్లాలని,స్వర్ణాంధ్ర సాధనకు స్వచ్ఛ ఆంధ్రా బాసటగా నిలవాలని మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. శనివారం నిడదవోలు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని చీపురు చేత పట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం పట్టణంలోని సంత మార్కెట్ వరకు మంత్రి దుర్గేష్ ర్యాలీగా వెళ్లారు. పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. వారి కష్టాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా స్వచ్ఛ నిడదవోలుకు అడుగులు వేద్దామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నెలలో ప్రతీ మూడో శనివారం స్వచ్ఛాంధ్ర %-% స్వచ్ఛత దినోత్సవంగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా స్వచ్ఛాంధ్ర దివస్ నిర్వహిస్తున్నామన్నారు. పరిశుభ్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని పరిసరాలను బాగుచేసుకోవాలన్న ఉద్దేశంతో, సమాజం మొత్తం ప్లాస్టిక్ రహితంగా కావాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి పట్టణం,ప్రతి నగరం కాలుష్యానికి దూరంగా పరిశుభ్రతకు పెద్దపీట వేసి మన ప్రాంతాలను బాగు చేసుకోవాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దీర్ఘకాలికంగా కొనసాగే ఈ కార్యక్రమం ద్వారా మార్పు తీసుకువచ్చి లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ప్లాస్టిక్ వినియోగం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే విషయంలో ప్రభుత్వం సూచించిన విధానాలను పాటించాలన్నారు. స్వచ్ఛత కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్నిప్రాంతాల్లో ర్యాలీలు, మానవహారాలు, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మన చిన్నతనంలో ప్లాస్టిక్ ను వినియోగించేవాళ్లం కాదని గుర్తుచేశారు.కాల క్రమంలో జీవితాన్ని సుఖమయం చేసుకునే భాగంలో దుఖఃమయం చేసుకుంటున్నామని వివరించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ముందుగా ఎవరికి వారు చైతన్యం అవ్వాలని సూచించారు.

# సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలి..

**ఏ ఎస్ పి మోహన్ రావు..**

**స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పోలీసుల శ్రమదానం**

**జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణ శుభ్రపరచిన పోలీసులు..**



**అనకాపల్లి, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలం అన్న సూత్రాన్ని అనుసరిస్తూ, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు, కార్యాలయ సిబ్బంది కలసి కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సమాజానికి వ్యక్తిగత బాధ్యతగా భావించాలని సూచించారు. పోలీసులుగా క్రమశిక్షణతో వ్యవహరించడం మాత్రమే కాకుండా, ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా నిజమైన ఆత్మసంతృప్తిని పొందవచ్చని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.కార్యాలయ ప్రాంగణంలో చెత్త నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డస్ట్ బిన్ల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఏ.ఓ రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు బాల సూర్యరావు, రమేష్, ఎస్సైలు రమణయ్య, వెంకన్న, అంజిబాబు, విశ్వనాథం మరియు ఫణిదాసు, పోలీస్ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధనపురం కాలువ సమస్యని డిప్యూటీ సిఎం ద్వారా పరిష్కరించిన కొరికాన భవాని.

**కొరికాన భవాని కృషి ఫలితంగా డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ 36 లక్షల నిధులు మంజూరు**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కొరికాన భవాని**






**పాతపట్నం మార్చి 15, ప్రజా జ్యోతి న్యూస్** హిరమండలం మండలం ధనుపురం గ్రామం వద్ద 700 ఎకరాలలో పంట పండిస్తున్న రైతులు రాకపోకలకు గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి అనే సమస్యని పాతపట్నం జనసేన నాయకురాలు కోరికాన భవాని దృష్టికి తీసుకురాగా సత్వరమే ఆమె జిల్లా కలెక్టర్ కి, డిప్యూటీ సీఎం కార్యాలయం జనవాణి వద్ద అర్జీ పెట్టారు,పెట్టిన 15 రోజులోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్ఆర్జీఎస్ క్రింద 36 లక్షల నిధులు కేటాయించడం జరిగింది.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్..




**పాతపట్నం మార్చి 15 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ప్రధానమైన బస్టాండ్ దగ్గర ప్రజల దహార్తిని తీర్చేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.అదేవిధంగా వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వలన వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు సైతం చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ట్రాక్టర్ తాళాలు అందజేత




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామాలలోని చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండలానికి సంబంధించి నాలుగు ట్రాక్టర్లను మంజూరు చేసింది. ఈ మేరకు పొందూరు మండలం తోలాపి గ్రామానికి సంబంధించి పారిశుద్ధ్య ట్రాక్టర్ ను గత నాలుగు నెలల క్రింద మంజూరు చేశారు. కానీ అధికార పార్టీకి చెందిన వ్యక్తి తన వద్దనే ట్రాక్టర్ ను ఉంచుకోవడం తో గ్రామం లో పేరుకుపోయిన చెత్తను సేకరించేందుకు ఇబ్బందులు ఎదురయ్యేవి . దీంతో స్థానిక సర్పంచ్ ప్రతినిధి పప్పల రాధాకృష్ణ ఎంపిడిఓ కు పిర్యాదు చేయడంతో శనివారం నాడు ఎంపిడిఓ మన్మథ రావు పంచాయతీ ట్రాక్టర్ తాళాలను తిరిగి సర్పంచ్ కు అప్పగించారు. ఎంపిడిఓ తో పాటు పి. ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, కార్యదర్శి జనార్ధన రావు , సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## బిజీ బిజీ అధికారులు క్యారమ్స్ బోర్డుపై దృష్టి..!



**రాజమహేంద్రవరం, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కలెక్టర్ అంటేనే బిజీ బిజీ సమీక్షలు, సమావేశాలు, అధికారులతో చర్చలు, అభివృద్ధి పై దృష్టి ఇలా ప్రతి విషయంలోనూ రోజంతా బిజీ బిజీగా గడిపే కలెక్టర్, జిల్లా ఎస్పీ, నగర పాలక సంస్థ కమిషనర్ కొద్దిసేపు క్యారమ్స్ ఆడి ఆ ఆటపట్ల వారికి ఉన్న ఆసక్తి ని కనబరిచారు. శనివారం ఉదయం నుంచి బిజీ బిజీగా సమీక్షలు, సమావేశాలతో ఉన్న జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం లో శనివారం సాయంత్రం పాల్గొన్నారు. సమావేశం అనంతరం తిరిగి క్యాంపు కార్యాలయానికి బయలుదేరే సమయంలో నగరపాలక సంస్థ కార్యాలయ గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న క్యారమ్ బోర్డ్ మీద కలక్టర్ ప్రశాంతి దృష్టి పడింది. దీంతో కలెక్టర్, ఎస్పీ డి నరసింహ కిషోర్, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ లతో కలిసి కాసేపు క్యారెమ్స్ ఆడారు. ఇండోర్ గేమ్స్ లో క్యారమ్ బోర్డ్ కి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొంటూ, కలక్టర్ క్యారమ్ బోర్డ్ క్రీడ పట్ల తనకున్న ఆసక్తీ ని ఈ సందర్భంగా వ్యక్తపరిచారు.

# తాడిపూడి మృతుల కుటుంబాలకు ఎంపీ పురందేశ్వరి ఆర్థిక సహాయం..

**ఒక్కో కుటుంబానికి 50 వేలు అందజేత..**





**రాజమహేంద్రవరం, తాళ్లపూడి, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కొవ్వూరు నియోజవర్గం తాళ్లపూడి మండలం తాడిపూడిలో మహాశివరాత్రి రోజు గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు మరణించిన ఘటనలో మృతుల కుటుంబాలను రాజమండ్రీ పార్లమెంట్ సభ్యురాలు , రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి శనివారం పరామర్శించారు. ఘటన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మృతుల ఒక్కొక్క కుటుంబానికి 50వేల రూపాయల చొప్పున వ్యక్తిగత ఆర్థిక సాయం అందజేసారు. ప్రభుత్వ పరంగా ఉపాధి కల్పన విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని ఆ కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు , కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత , జిల్లా నాయకులు పిక్కి నాగేంద్ర, అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కుమార దేవం ఎత్తిపోతల పథకం పరిశీలన.. అనంతరం కుమారదేవం ఎత్తిపోతల పథకంను ఎంపీ పురందేశ్వరి పరిశీలించారు. ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు ఐదు కోట్ల వరకు అవుతుందని ఇరిగేషన్ అధికారులు ఎంపికి వివరించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో అగ్ని ప్రమాదం

**మడకశిర,మార్చి15,ప్రజా జ్యోతి :** మడకశిర వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో లక్షలాది రూపాయల విలువ గల ప్లాస్టిక్ పైపులు కాలిపోయాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మడకశిర వ్యవసాయ మార్కెట్ యార్డులో గత కొన్ని నెలలుగా త్రాగునీటి పైప్లైన్ ఏర్పాటుకు సంబంధించిన పైపులు ఇతర పరికరాలను మడకశిర వ్యవసాయ మార్కెట్ ప్లాట్ఫారంలో అక్కడ నిలువచేసి ఉంచడం జరిగింది. అయితే శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పాటు భారీగా పొగ రావడంతో చుట్టుపక్కల వారితో పాటు పట్టణం ప్రాంతానికి చెందినవారు ప్రమాద స్థలానికి పరుగులు తీసారు. అయితే అక్కడ నిలువ చేసిన పైపులు పట్టణంలో రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించడం కోసం (ఏ ఐ ఐ బి) ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ స్కీం కింద 68 కోట్లతో ఈ పథకానికి సంబంధించిన పైపులు అక్కడ నిలువ చేయడం జరిగింది. ప్రాజెక్టుకు సంబంధించి 2022 జూన్ లోఅప్పటి వైసీపీ ప్రభుత్వంలో తాగినీటి పైపులు ఏర్పాటు కోసం వచ్చిన పైపులు అక్కడ నిలువ చేసి ఉన్నారు. అయితే ఈ పైపుల చుట్టూ ఉన్న చిత్తుకాగితాలకు నిప్పు పెట్టడం వల్ల జరిగిందా లేక ఎండ వేడిమికి మంటలు చెలరేగాయ అన్నది సమగ్ర దర్యాప్తులో తేలాల్సి ఉంది. అయితే అక్కడ ఏర్పడిన మంటలకు ప్లాట్ఫారం పైన వేసిన జింక్ షీట్ రేకులు, ఇనుప స్తంభాల సైతం బాగా కాలిపోయాయి. నిలువ చేసి ఉన్నచోట ఎవరైనా పరిసరాల్లో చెత్త వూడ్చి దానికి నీప్పు పెట్టడం తో అగ్నిప్రమాదం జరిగిందా లేక ఎవరైనా ఆకతాయిలు ధూమపానం చేసి సిగరెట్ లేదా బీడీ ముక్కను విసిరి ఉండడంతో ఈ ప్రమాదం జరిగిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు ఎవరైనా కావాలనే ఈ పరికరాలు ఉన్నచోట ఆకతాయిలు నిప్పు పెట్టారా అన్నది కూడా దర్యాప్తులో తేరాల్సి ఉంది.అక్కడ ఏర్పడిన అగ్నిప్రమాదంతో భారీగా నష్టం ఏర్పడింది. అయితే అక్కడ



ఎండిన గడ్డికి నిప్పు పెట్టడంతో గడ్డి కాళీపోయి ఆ నిప్పురవ్వలు వాటి మీద పడడంతోనే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది.మరి కొద్ది మంది వాపోతున్నారు ఏది ఏమైనా ఈ ప్రమాదం వల్ల లక్షలాది రూపాయల నష్టం వాటిల్లింది దీనిపైన పోలీసులు సమగ్రత చేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు.ఫైర్ ఇంజన్ ఈ ప్రమాదం జరిగిన వెంటనే మడకశిర, హిందూపురం,పావగడ ప్రాంతాలకు చెందిన అగ్నిమాపక యంత్రాలు వచ్చి ఈ ప్రమాదాన్ని ఇతర ప్రాంతాలకు



వ్యాపించకుండా అదుపు చేయ గలిగారు "దాదాపు ఈ అగ్ని ప్రమాదంలో మూడు కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారు.

# పాలకొల్లు లో బీవీజీ, ఎన్టీఆర్ కళాక్షేత్రం నిర్మాణాన్ని పూర్తి చేస్తాము.

**పాలకొల్లులో నంది నాటకోత్సవాలను నిర్వహిస్తాం.**

**పాలకొల్లు కళా పరిషత్ జాతీయ స్థాయి నాటిక పోటీల ప్రారంభ సభలో మంత్రి నిమ్మల రామానాయుడు.**

**పాలకొల్లు. మార్చి 15. ప్రజా జ్యోతి. (కొట్టి రామం.)** పాలకొల్లులో అసంపూర్తిగా ఆగిపోయిన బొండాడ వెంకట్రాజు గుప్తా, ఎన్టీఆర్ కళా క్షేత్రాన్ని 9 నెలల లోపుగా పూర్తి చేస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లులో శనివారం నుండి మూడు రోజులపాటు పాలకొల్లు కళాపరిషత్తు నిర్వహిస్తున్న 16వ జాతీయ స్థాయి నాటికలు పోటీలలో మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం జరిపిన విధ్వంసం లో భాగంగా పాలకొల్లులోనూ తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించిన కళాక్షేత్రాన్ని నిర్మాణం పూర్తి చేయకుండా వదిలేశారన్నారు. కళాక్షేత్రం నిర్మాణం పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కోరగా మున్సిపల్ స్టేట్ నిధులనుండి ఐదు కోట్లు మంజూరు చేశారని త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పాలకొల్లులో నంది నాటక ఉత్సవాలను ఈ కళాక్షేత్రంలో నిర్వహించాలన్నది తన అభిమతమని మంత్రి తెలిపారు. పాలకొల్లు అంటే గుర్తుకు వచ్చేది కళలు కళాకారులని నాటి పినిశెట్టి చలం, దాసరి నారాయణరావు నుండి నేటి అనంత శ్రీరామ్ వరకు ఎంతోమంది నటులు దర్శకులు నిర్మాతలు రచయితలు చ పాలకొల్లుకు ఎనలేని కీర్తిని తెచ్చారన్నారు. పాలకొల్లు సభ్యులకు ఆయన ప్రసంగించారు నాటక రంగం సమాజానికి చాలా అవసరమని సమాజానికి మంచి సందేశం ఇవ్వడానికి నాటకం ఆయుధం అని అన్నారు.కళాకారుడైన ఎన్టీఆర్ పెట్టిన తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కళాకారులకు కళలకు తగిన గుర్తింపు ఇస్తున్నారన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ నేటి యువతకు నాటిక రంగం గురించి పట్టించుకోకపోవటం లేదన్నారు.నాటక రంగం పట్ల యువత ఆసక్తి చూపాలన్నారు. దేశ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాలని కళాకారులను కళలను గుర్తించాలని ప్రధానమంత్రి మోడీ పార్టీ పరంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆ కార్యక్రమాలలో తాము పాల్గొంటున్నామని ఆమె తెలిపారు. నాటిక పోటీలకు శ్రీదేవి జ్యోతి ప్రజ్వాలన చేయగా నటుడు దర్శకుడు రాయప్రోలు భగవాన్ ప్రారంభించారు మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ బిజెపి




నాయకులు కపర్ది, కౌరు తాతాజీ, జనసేన నాయకుడు సురేంద్ర, తులా రామలింగేశ్వరరావు టిడిపి నాయకులు కోడి భాస్కరరావు కె గౌరు నాయుడు, కళా పరిషత్ అధ్యక్షులు కె.వి కృష్ణ వర్మ గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ కార్యదర్శి జక్కంపూడి కుమార్ కోశాధికారి కొనిజేటి సుబ్రహ్మణ్యం గుప్తా తదితరులు పాల్గొన్నారు

## శక్తి యాప్ పై అవగాహన సదస్సు



**బద్వేల్ మార్చి 15 (ప్రజా జ్యోతి న్యూస్)** క్రైమ్ ని నిర్మూలించడానికి శక్తి యాప్ ఒక మార్గమని బద్వేల్ సి.ఐ. రాజగోపాల్ అన్నారు. నేడు శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శక్తి యాప్ పై జరిగిన అవగాహన సదస్సు లో పాల్గొని ప్రసంగించారు. మహిళలు అత్యవసర పరిస్థితులలో ఈ యాప్ ని ఎలా ఉపయోగించాలో వివరించారు. శక్తి యాప్ ప్రత్యేకతలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరూ ఒక టీం గా ఏర్పడి ప్రజలందరికీ శక్తి యాప్ గురించి వివరిస్తూ వారిలో అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో నేరాలు పెరుగుతున్నాయని వీటిని నివారించడానికి సాంకేతిక అవసరం ఎంతో ఉందని, అందుకే ప్రభుత్వం ఈ యాప్ ని తీసుకొచ్చిందని, విద్యార్థులు ఈ యాప్ ని సద్వినియోగపరచుకోవాలని బద్వేల్ ఎస్పై రవికుమార్ అన్నారు. ప్రతి మహిళ తమని తాము రక్షించుకునేకి ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ, బాల ఓబులేష్, డాక్టర్ అశోక్ ,కబీర్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల స్వచ్ఛతతో ఆరోగ్యం

**- మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దివాస్**

**- ప్రిన్సిపాల్ బొత్స ప్రసాద్**



**పొందూరు, ప్రజా జ్యోతి న్యూస్:** పరిసరాల పరిశుభ్రత తో ఆరోగ్యం తో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని ప్రిన్సిపాల్ బొత్స ప్రసాద్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాల నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు , ఉపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మద్ది ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకం..



**జంగారెడ్డిగూడెం, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** జంగారెడ్డిగూడెం మండలం, గురువాయుగుడుం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద ప్రతి శనివారం నిర్వహించే అభిషేక సేవ సందర్భంగా ఆలయ ముఖమండపంపై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చక స్వాములు శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. మద్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణ 1,03,018 రూపాయలు సమకూరినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిని ఆర్వి చందన తెలిపారు.పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో జంగారెడ్డిగూడెం ప్రతిభా స్కూల్ కు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు స్వామివారిని దర్శించుకున్నారు. విద్యార్థులతో పాటు స్కూల్ ప్రిన్సిపల్ కాసరి సరోజారెడ్డి, డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి ఇతర అధ్యాపకులు ఉన్నారు. ఆలయం వద్ద అధిక సంఖ్యలో భక్తులు, విద్యార్థులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. శ్రీస్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

## నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో పోలీసుల తనిఖీలు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** గంజాయి నియంత్రణ చర్యలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ ఆదేశాల మేరకు ఎ.ఎస్. ఐ రామచంద్ర రావు తన సిబ్బంది తో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో శనివారం తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు మార్కెట్, ఆర్టీసీ కాంప్లెక్స్,రాపాక జంక్షన్ పరిధిలో గంజాయి , ఇతర అసాంఘిక కార్యకలాపాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ సత్యన్నారాయణ మాట్లాడుతూ యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేస్తున్నారని అన్నారు. ప్రాణాలకు హాని కలిగించే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల నివారణే ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగం ,విక్రయం వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి విక్రయించిన , సేవించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా గంజాయి సేవించినా , విక్రయించిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అనంత్ , సిబ్బంది పాల్గొన్నారు.

# చిరుద్యోగి పెంకే శ్రీనివాసరావు అక్రమాలపై స్తంభించిన ఏలేశ్వరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





**కాకినాడ ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాదేది కవితకు అనర్హం అన్న నానుడి చందాన, డబ్బులు ఇస్తే ఏ రకంగా అయినా సరే పని పూర్తయిపోతుంది అనే విధానాన్ని మున్సిపల్ ఆఫీసులోని చిరు ఉద్యోగి పెంకె శ్రీనివాసరావు ఎన్నో సంవత్సరాలుగా దందా కొనసాగించి,ఎన్నో లక్షల రూపాయలు వెనకేసుకున్నారని,ఏ విధమైన ఆధారాలు లేనప్పటికీ డబ్బులు ఇస్తే ఇంటి పన్ను నుండి ఖాళీ స్థలం పని వరకు ఏదైనా సాధ్యమే అంటూ లక్షల రూపాయలు ప్రజల నుండి దోచుకున్నారని కౌన్సిలర్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు నగర పంచాయతీ కమిషనర్ కి ఈనెల 11వ తేదీనే సమర్పించినప్పటికీ,నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం నాడు ఈ విషయం లేవనెత్తుతారని తెలిసి ఆయన గైర్హాజరయ్యారు.అయితే ఈ విషయంపై కమిషనర్ ని నిలదీయగా,ఆయన సమాధానం తూతూ మంత్రంగా ఉంది. అయితే కౌన్సిలర్లు విలేకరుల తో మాట్లాడుతూ ఈ విషయంపై అనగా పెంకే శ్రీనివాసరావు అవినీతిపై ఆర్డిఓ మరియు కలెక్టర్ వరకు వెళతామని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే కోర్టును సైతం ఆశ్రయిస్తామని,ఈ అవినీతిపై నిగ్గు తేల్చే వరకు వదలబోమని అన్నారు.ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు,శిడగం త్రివేణి వెంకటేశ్వరరావు,సుంకర హైమావతి రాంబాబు, సామంతుల సూర్య కుమార్ తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..





మంత్రి కందుల దుర్గేష్ ..
స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్..
సే నో టూ ప్లాస్టిక్ సంతకాలు చేసిన మంత్రి ..
సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారిద్దాం..
నో యూస్ సింగిల్ ప్లాస్టిక్ ఇంటింటి ప్రచార పోస్టర్ ఆవిష్కరణ..

**రాజమహేంద్రవరం, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ హితవు పలికారు. నగరపాలక సంస్థ అధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీ- సింగిల్ యుజ ప్లాస్టిక్ పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ, సంతకం ప్రచారం, పోస్టర్ ఆవిష్కరణ , స్టాల్స్ సందర్శన తదితర కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, శాసన సభ్యులు , మునిసిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ర్యాలినీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం మేము సైతం అంటూ ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాచరణ, చట్టాలు ఆదేశాల మేరకు అధికారులు కొన్ని కార్యక్రమాల చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అయితే వాటిని ఆచరణ సాధ్యం చెయ్యాల్సిన బాధ్యత సమాజం పై ఉందన్నారు. నా నుంచే మార్పు కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అందరం కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అన్ని శాఖలు సమన్వయం చేసుకోవడం ముఖ్యం అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రత్యామ్నాయ ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.ప్రజా ప్రతినిధులు ప్రసంగాలతో కాకుండా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం లో ప్రత్యక్షంగా భాగస్వామ్యం కావాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందు కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్టేజ్ బై స్టేజ్ విధానంలో సింగ్లిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సి ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం పై సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం చర్యల తీసుకుని,దశాల వారీగా వినియోగాన్ని తగ్గించాలన్నారు. దీనికోసం ఒక నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలన్నారు. 2014-15 లో చేపట్టిన ఈ కార్యక్రమం ఇప్పటికీ వినియోగం తగ్గక పోవడం చూస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ప్రజల్లో అవగాహన కల్పించాల న్నారు. కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా సింగిల్ యుజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రతినెలా ఒక థీమ్ తో కూడిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మార్చి నెలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించే క్రమంలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహణా పనితీరు పై, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు తీరుపై తూర్పు గోదావరి జిల్లా ప్రత్యేక సీనియర్ అధికారి ప్రవీణ్ కుమార్ సమీక్షించనున్నట్లు కలక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామ కృష్ణ లు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో స్వచ్ఛ ఆంధ్రా ఉద్యమం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండి కోసం తమదైన శైలిలో చొరవ తీసుకోవడం నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యత వహించాల్సి ఉందని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ మాట్లాడుతూ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించే క్రమంలో వివిధ వ్యాపార సంస్థలకు, ప్రజలకి ఇంటింటి తిరిగి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యామ్నాయ ఉత్పత్తులని వాడడం పర్యావరణ పరిరక్షణ లో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పుష్కర్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ ఉత్పత్తుల స్టాల్స్ ను మంత్రి, జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్, తదితరులు తిలకించారు. అనంతరం నో టూ ప్లాస్టిక్ ఇంటింటి ప్రచార పోస్టర్ ఆవిష్కరించి , నో యూస్ ప్లాస్టిక్ సంతకాలు చేసి తమ వంతుగా మద్దతు తెలిపారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్రా ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో ఆర్ ఎమ్ సి అధికారులు, సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలి..

జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ..
జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ..
నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు..
గంజాయి, నాటు సారా పై కఠిన చర్యలు..
రాత్రిపూట గస్తీ పెంపు..
అనుమానిత వ్యక్తులపై ప్రత్యేక నిఘు..
రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ చర్యలు..
అధికారులకు ఎస్పీ దిశ నిర్దేశం..



**జంగారెడ్డిగూడెం, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోలీస్ స్టేషన్ కు వచ్చే నిరుపేదలు, వృద్ధులు, మహిళల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఆదేశించారు. జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ ఆఫీసును వార్షిక తనిఖీ లలో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ శనివారం తనిఖీ నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీకి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సబ్ డివిజన్ పరిధిలో ఉన్నఅన్ని పోలీస్ స్టేషన్ లలో పరిశుభ్రత పాటించాలని సూచించారు.పోలీస్ అధికారులు బేసిక్, విజిబుల్ పోలీసింగ్ ద్వారా నేర నియంత్రణ చేపట్టా లని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్ చర్యలు తీసుకోవాలన్నారు.గంజాయి రవాణా, నాటు సారా తయారీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు.తరుచుగా రిపోర్ట్ అవుతున్న నేరాలను విశ్లేషించాలని పేర్కొన్నారు. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి జిల్లా ఎస్పీ తగిన సూచనలు చేశారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట గస్తీని మరింత ముమ్మరం చేసి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అలాగే ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, చెడు నడత గల వ్యక్తుల వివరాలు సేకరించి, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలపై సోషల్ మీడియా ద్వారా జరిగే అనర్థాలను గురించి ప్రజలకు మహిళలకు మరియు బాలికలకు స్కూలు కాలేజీల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 కి తెలియజేసే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ లో ప్రజల ఇచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించి, సంబంధిత పోర్టల్లో నివేదికలు అప్లోడ్ చేయాలని ఎస్పీ ఆదేశించారు. జి.ఎం.ఎస్.కే.ల ద్వారా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు, బాలికల సంరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ ను మహిళలు బాలికల ఆండ్రాయిడ్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్లోడ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్కూళ్లు, కాలేజీల్లో శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆపద సమయాలలో అలాగే అత్యవసర పరిస్థితులలో శక్తి యాప్ను ని లేదా డయల్ 112 కు సమాచారాన్ని అందిస్తే నిమిషాల వ్యవధిలో బాధితులకు సహాయం అందుతుంది అని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు ఎస్పీ దిశ నిర్దేశం చేశారు. జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర, జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు మరియు ఎస్సైలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పిఠాపురం లో సచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో పేడాడ రామ్మోహన్



**ఆమదాలవలస , రిపోర్టర్ రాంబాబు:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురం లో శుక్రవారం జరిగిన బహిరంగ సభ సమావేశానికి ఆమదాలవలస నియోజకవర్గం ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశం అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సభా ప్రాంగణం వద్ద ఉన్న వ్యర్థాలను , చెత్తను సేకరిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేశారు. సభా ప్రాంగణం కు అందుబాటులో ఉండే ప్రతీ ఒక్క జనసైనికుడు తమ వంతు భాధ్యతగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సమన్వయకర్త: రితేష్ రెడ్డి



**బద్వేల్ మార్చి 15 (ప్రజాజ్యోతి న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమం ఈ రోజు బద్వేల్ పురపాలక సంఘం లో నిర్వహించడం జరిగిందిబి . ముఖ్య అతిథిగా బద్వేల్ నియోజక వర్గ టిడిపి ఇంచార్జి రితీష్ రెడ్డి గారు బద్వేల్ పురపాలక సంఘము లోని ఆరవ వార్డ్ లో పాల్గొన్నారు. అందులో భాగంగా (స్పెషల్ డ్రైవ్ శానిటేషన్)ఇంటింటి చెత్త సేకరణ , తడి చెత్త -పొడి చెత్త వేరు చేయుట మొదలగు కార్యక్రమాలతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు బదులు గా ప్రత్యామ్నాయంగా వాడే వస్తువుల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతరామిరెడ్డి,గౌరవ కౌన్సిలర్ లు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు,మునిసిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మన ఫౌండేషన్ సహకారంతో పరీక్ష సామాగ్రిపంపిణీ



**బద్వేల్ మార్చి 15 (ప్రజా జ్యోతి న్యూస్ )** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బద్వేల్ నందు పదవ తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థినులకు బొమ్మన ఫౌండేషన్ సహకారంతో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని డెమొక్రటిక్ పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు రవి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొమ్మన ఫౌండేషన్ డైరెక్టర్ బొమ్మన విజయ్ గారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో మంచి ప్రతిభను కనపరిచి మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో మీకు ఇష్టమైన రంగాలలో స్థిరపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను ఆకాంక్షించారు .పదవ తరగతి పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతిని బొమ్మన ఫౌండేషన్ ద్వారా అందజేస్తామని తెలిపారు . రవిశంకర్ ,ప్రిన్సిపల్ సునీత గారు మాట్లాడుతూ విద్యార్థులకు సహకారం అందించిన బొమ్మన ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదవిద్యార్థినీ ,విద్యార్థులకు సహకారం అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి వెంకటేష్ ,ఎర్రం రెడ్డి ,శేఖర్ రాయల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధపురెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరైన మురళిరాజు



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్లో జరుగుచున్న ధర్మవరం గ్రామానికి చెందిన సిద్ధపురెడ్డి కొండబాబు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఁ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు ,తుపాటి బాబ్జి ,దాడి పుత్రయ్య , తదితరులు పాల్గొన్నారు

# సమాజ గతిని మార్చిన సిద్ధాంతకర్త కారల్ మార్క్స్..

ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో..

ఘనంగా మార్క్స్ 142 వర్ధంతి..

**ఏలూరు, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** సమాజ గతిని మార్చిన సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ 142 వర్ధంతి కార్యక్రమాన్ని ఏవిఆర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యురాలు ఎంఎస్ఎన్ లక్ష్మి స్వాగతం పలికారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు, శ్రీ కృష్ణ హాస్పటల్స్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాంప్రసీద్ పోలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళిక పెట్టుబడి గ్రంథాలు గతి తారీకు సూత్రాలు ప్రేరణతో ప్రపంచంలో ఎనిమిది గంటల పని మహిళలకు పరిష్కృతి సెలవులు ప్రభుత్వం రంగంలో అభివృద్ధి అమలు జరుగుతున్నాయన్నారు. కమ్యూనిస్టు ప్రణాళికలో మార్క్స్ ఏంగెల్స్ లో ప్రభుత్వం అంటే పెట్టుబడుదారుల పనులు చక్కబెట్టే యంత్రం అని చెప్పిన మాట నేడు మన భారతదేశంలో చూస్తున్నామన్నారు. కుటుంబ సంబంధాలన్నీ




ఆర్థిక సంబంధాలుగా దిగజారిపోవడం ఎందుకు జరుగుతుందో రాశారని అన్నారు. ఉన్నత స్థాయిలో గుర్తించబడాల్సిన మేధావులు పెట్టుబడిదారుల దగ్గర కార్మికులుగా పనిచేసేవారుగా మారిపోవడం చూస్తున్నామన్నారు. మార్క్స్ చెప్పిన భావాలను నేటి తరం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు కే జనని వై నిర్మల కృష్ణ ప్రసాద్ మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేత..

**బాపట్ల, మార్చ్ 15 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పాఠశాల విద్యార్థులకు వక్రీత్వపు పోటీలు నిర్వహించారు. బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అవాయిడ్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ అనే అంశంపై వ్యాసరచన మరియు వక్రీత్వపు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బాపట్ల సూర్యలంక బీచ్ లో శనివారం నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో బాపట్ల జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి కృతిక శుక్ల, బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ జె .వెంకట మురళి , జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ మరియు బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సీనియర్స్ విభాగంలో పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ కే జాను వ్యాసరచనలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కి చెందినఎస్ గాయత్రి రెడ్డి వక్తృత్వపు పోటీల్లో ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నారు. జూనియర్స్ విభాగంలో జేమ్స్ హైస్కూల్ కు చెందిన ఎస్ జశ్విత మరియుఏ దేవ హర్షిని లు వ్యాసరచన మరియు వక్తృత్వ పు పోటీల్లో ప్రథమ స్థానం పొందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు







# కల్తీ పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి..

డీఎస్ఓ విలియమ్స్..

ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు.

**బాపట్ల, మార్చి 15 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కల్తీ పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్ కోరారు. రాష్ట్ర పౌర సరఫరాల కమిషన్ ఉత్తర్వుల మేరకు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్ హాజరు కాగా ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ మరియు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ డి. ఇమ్మానియేలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినియోగదారులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రకృతి వనరులను రక్షించాలని, ఆహార పదార్థాలను వేస్ట్ చేయకూడదని, విద్యార్థులు రంగులు, రసాయనాలతో కూడిన కల్తీ పదార్థాలను తిని అనారోగ్యానికి లోనుకాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కల్తీ పదార్థాలపై అవగాహన కల్పించారు. తూనికలు కొలతల శాఖ అధికారులు రామ్ దాస్, కె. నాగేశ్వరరావు పాల్గొని, తూనికలు కొలతల




గురించిన స్టాల్ ద్వారా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్ డిపార్ట్ మెంట్ నుండి బ్రహ్మం ఆరోగ్యం పట్ల, వ్యవసాయ శాఖ నుండి లక్ష్మీ విత్తనాలు, ఎరువులు కొనుగోలు సమయంలో తీసుకోవలసిన అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సాదిక్, హైస్కూల్ హెడ్మాస్టర్ సుబ్బారావు, వినియోగదారుల సంఘాల నుండి కరిముల్లా, బాలాజీరెడ్డి, డిసిపిసి సభ్యులు కట్టా శ్రీనివాసరావు, ఎస్ డి మతీన్, స్కూలు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెనుగొండ పట్టణాభివృద్ధికి కోటి 30 లక్షలు నిధులు.

ఎఅభివృద్ధి పనులకు సమిష్టిగా కృషి చేయండి


మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

**పెనుగొండ మార్చి 15 ప్రజాజ్యోతి న్యూస్ :** పెనుగొండ పట్టణ అభివృద్ధికి కోటి 30 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు నిధుల కేటాయించేందుకు తీర్మానం చేయడం జరిగిందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం ఉదయం పెనుగొండ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీలకతీతంగా ప్రజలకు అభివృద్ధి బాటలు వేసేందుకు వర్గవైశ్యమ్యాలను పక్కనపెట్టి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులను గౌరవించకుండా ప్రజా ప్రతినిధుల నిధులను కూడా తననిధులుగా చెప్పుకున్న పాలకుడు రంగరాజని అన్నారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. గ్రామ అభివృద్ధిలో సమిష్టి కృషిచేయాలని ఎమ్మెల్యే ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కోరారు. గ్రామపంచాయతీ రికార్డులను నిల్వ చేసేందుకు గ్రామపంచాయతీ భవనంపై మరో రెండు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శంకుస్థాపన చేశారు.తదనంతరం సర్పంచ్



నక్క శ్యామల సోనీ వ్యాద వ్యాస శాస్త్రి మాట్లాడుతూ పెనుగొండ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ తన సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ మంత్రి, శాసనసభ్యులు, పితాని సత్యనారాయణకు గ్రామ ప్రథమ పౌరురాలిగా గ్రామ ప్రజలందరి తరపున తన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూతనగా శాసనమండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సోము వీర్రాజునీ మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



కాకినాడ ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు మరియు నూతన శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన సోము వీర్రాజు నీ రాజమండ్రిలో వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసినా కాకినాడ జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు, బిజెపి జిల్లా యువ మోర్చ అధ్యక్షులు పాపారావు, ప్రత్తిపాడు బిజెపి మండల అధ్యక్షులు వూట వీరబాబు, రౌతులపూడి బిజెపి మండల అధ్యక్షులు లౌదు శ్రీనివాస్ , ప్రత్తిపాడు మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి గొనగాని గోపి, రౌతు లపూడి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎనుముల రాజా, ప్రతిపాడు మండలం ఉపాధ్యక్షులు నానిపల్లి శ్రీనివాస్, సీనియర్ బిజెపి నాయకులు మాణిక్యం తదితరులు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ సోము వీర్రాజు ని సాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు

## వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ముద్రగడ గిరిబాబు**







**ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కిర్లంపూడి గ్రామంలో పెంటకోట నాగబాబు సత్యవేణి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఏడవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తో ప్రజలందరూ ఆయురఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు జ్యోతుల చంటిబాబును, ముద్రగడగిరి బాబును కండువా వేసి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జ్యోతుల చంటిబాబు, ముద్రగడ గిరిబాబు ప్రారంభించారు.

## కాకినాడ జిల్లాలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర..

జిల్లా పోలీస్ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎస్పి..

**కాకినాడ, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం లో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, పోలీస్ కార్యాలయం ఆవరణలో శనివారం మొక్కలు నాటారు.



కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లు, ఆఫీసులు శుభ్రపరచి, మొక్కలు నాటినట్లు ఎస్పీ బిందు మాధవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లాఅదనపు ఎస్పి ఏ.ఆర్ శ్రీనివాస రావు, కాకినాడ ఎస్ డి పి ఓ ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, ట్రైనీ ఏ ఎస్ పి కుమారిసుస్మిత, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీహరి, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ వెంకటరావు, నరసింహమూర్తి, పట్టణ ఇన్స్పెక్టర్,లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొ న్నారు.

## జిల్లాలో మహిళలు బాలికల రక్షణ కు..

అభయ రక్షక దళం అవగాహన కార్యక్రమాలు ..

**ఏలూరు, మార్చి 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఏలూరు మహిళా పోలీస్ సిబ్బందితో మహిళలు, బాలికలు, వృద్ధుల రక్షణ కోసం అభయ రక్షక దళం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో శుక్రవారం ఏలూరులో బీసీ వెల్ఫేర్ హాస్టల్స్,న్యూ బస్టాండ్, వట్లూరు పాలిటెక్నిక్ కాలేజ్ సమీపంలో అలాగే వివిధ ప్రాంతాలలో ప్రజలకు మహిళా చట్టాలు అత్యవసర పరిస్థితులలో శక్తి యాప్ ఉపయోగిస్తే కలిగే ఉపయోగాలను అభయ మహిళా రక్షక దళ సభ్యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అభయ రక్షక దళ సభ్యులు గస్తీ నిర్వహిస్తూ, సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు, ఇతర భద్రతా సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అభయ వాహనం ద్వారా సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలు, మహిళా భద్రత, ఆత్మ రక్షణ పద్ధతులపై దృశ్య రూపక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.సమాజంలో మహిళలపై నేరాలు తగ్గించడం, భద్రతా చైతన్యం పెంపొందించడం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అభయ రక్షక దళ సభ్యులు పేర్కొన్నారు.



# ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలి..

**రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృతిక శుక్ల..**





**బాపట్ల, మార్చి 15 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ మరియు జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు.బాపట్ల సూర్యలంక బీచ్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో జరుగుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ స్వర్ణ కార్యక్రమాల పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఇస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను అమలు చేస్తున్నారని వివరించారు. ఇందుకోసం అధికారులకు దిశా నిర్దేశం చేశారన్నారు. స్వచ్ఛఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు జయప్రదానికి ప్రజల భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను వేరు చేసే విషయంపై మహిళలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సేకరించిన తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. చెత్త సేకరించే సమయంలోనే వేర్వేరుగా చేసి తిరిగి వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని 17 లక్షల మంది ప్రజలు ఉన్నారని, వీరి కోసం ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆయన అన్నారు. ఈరోజు సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు భాగస్వాములయ్యారన్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పచ్చదనం పరిశుభ్రతా కార్యక్రమాల అమలులో ఇప్పటికీ కొంత వెనకబడి ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో సింగపూర్, లండన్ లాంటి దేశాలకు దీటుగా మన రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన అన్నారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం పండుగ వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, శాసన సభ్యులు నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు, అధికారులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా అటవీ శాఖ అధికారి బీమయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో

# “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్” కార్యక్రమం



**బాపట్ల జిల్లా మార్చి 15 ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్” కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు శనివారం నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్” కార్యక్రమన్ని జిల్లా వ్యాప్తంగా పోలీస్ కార్యాలయాలు, స్టేషన్ లలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో ఎఆర్ డిఎస్పీ విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్” కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ స్వయంగా చీపురు చేత పట్టి కార్యాలయ ప్రాంగణంలోని చెత్తను ఊడ్చారు. చెట్లకు పాదులు ఏర్పాటు చేసి వాటికి నీళ్ళ పోశారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అడిషనల్ ఎస్పీ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. చెత్తాచెదారం, కాగితాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వాటికి డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విధులు నిర్వహించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆహ్లాద కరంగా పనిచెయ్యవచ్చు అని సూచించారు.

# మట్టి పూడిక పనులు ప్రారంభించిన మంత్రి నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు మార్చి 15 ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ తొమిది నెలల పాలనలో నిత్యం అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున నడుస్తున్నాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామంలో రూ.8.34 లక్షలతో కొంతేరు ఛానల్ పై మట్టి పూడిక తొలగింపు పనులను ప్రారంభించారు. మంత్రి రామానాయుడు పూజ జరిపి ప్రోక్లైన్ ను స్వయంగా నడిపి పంట కాలువలో మట్టి పూడిక తొలగింపు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ టిడిపికి కంచుకోటగా ఉన్న ఈ గ్రామంలో మొత్తంగా రూ. 2.80 కోట్ల చేపట్టే అభివృద్ధి పనులను వివరించారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన రైతుబిడ్డగా రైతాంగానికి అవసరమైన పనులు చేపట్టేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ప్రతి ఎకరానికి సాగునీరందేలా పనులు చేపడుతున్నామన్నారు. అన్నదాతలు పొలం వెళ్లేందుకు గ్రావెల్ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం వ్యవసాయాన్ని రైతులను గాలికి వదిలేసిందన్నారు. కొందరు మహిళలు గత ప్రభుత్వంలో మా గ్రామానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కల తిప్పలో నిరుపయోగంగా ఉండే ఇళ్ల స్థలాలు ఇచ్చారని, తమ గ్రామంలోనే మాకు ఇప్పించాలని మంత్రి రామానాయుడు ను కోరగా పనికిరాని స్థలాలు ఎందుకు తీసుకున్నారు అని, ఆనాడే వద్దంటే మన ప్రభుత్వంలో ఇచ్చే వాళ్ళమని తెలిపారు. చంద్రమండలానికి అయినా వెళ్ళవచ్చు గాని నక్కల తిప్పకు వెళ్ళలేమని తాను చెప్పానని మంత్రి తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ ఈ నారాయణరావు, ఏఈ శ్రీనివాస్, పాలకొల్లు డిస్టిబూటర్ కమిటీ అధ్యక్షుడు పెనుమత్సరాంబద్ర రాజు, సాగునీటి సంఘాల అధ్యక్షులు తానికి కృష్ణ, మాత రత్నరాజు, ఇంటి శ్రీరాముడు, దేవరపు దొరబాబు,పాసర్ల వెంకటరమణ, పాసర్ల సింహాచలం, రావాడ వెంకటేశ్వరరావు, పితాని దుర్గారావు వీళ్లంతా వచ్చా, గడ్డం మధు, రంది రమణ, మడ్డు వాసు, చొక్కాకుల శ్రీనివాసరావు, పాసర్ల శ్రీనివాస్, కచ్చేటి సురేంద్ర, కాటంరెడ్డి వీరబాబు, కోడి విజయభాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెనుమచ్చ సత్యనారాయణ రాజు,పాముల రజిని కుమార్, కడలి గోపి, దొడ్డ శ్రీనివాసరావు, పొత్తూరి విజయ్ కుమార్ రాజు, చల్ల బోయిన సహదేవుడు, కౌరు మురళి, అందే కోటి వీరభద్రం, రాయి ప్రసాద్, నెక్కంటి ఆదినారాయణ , కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**బాపట్ల జిల్లా మార్చి 15 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల నియోజకవర్గం పిట్టలవాని పాలెం మండలం చందోలు లో ముస్లిం మిత్రులు ఎంతో పవిత్రంగా చేసే రంజాన్ ఉపవాస కార్యక్రమం సందర్భంగా వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్దుల్ నజీర్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే , వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, చందుల మండల పార్టీ అధ్యక్షులు ఆఫ్జల్, గ్రామ పార్టీ అధ్యక్షులు రజాక్ మరియు తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు,ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు..



**బాపట్ల, మార్చి 15 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఏపీ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా తెలిపారు. బాపట్ల పట్టణం బాపట్ల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల తీరు, పరీక్షా కేంద్రంలో వనరులను ఆమె పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకుందని ప్రత్యేక అధికారి చెప్పారు. బాపట్లలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రత్యేక అధికారికి వివరించారు. 7,979 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు రాయాల్సి ఉండగా 7,710 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మిగిలిన 269 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు.

జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, కళాశాల ప్రధానాచార్యులు జి కోటేశ్వరరావు, పరీక్షా కేంద్రం సి ఎస్ టి.భవాని, తదితరులు పాల్గొన్నారు

## పెనుగొండ ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా : ఎమ్మెల్యే పితాని.



**పెనుగొండ మార్చి 15 ప్రజాజ్యోతి న్యూస్ :** వేసవిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించకుండా ఉండేందుకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం ఉదయం పెనుగొండలోని బాపూజీ పురం, పెనుగొండ పార్క్ వద్ద 100 కెవి ట్రాన్స్ఫారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగొండ ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్తు లైన్లో పునరుద్ధరణ అవసరమయ్యే ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని గతంలో అధికారులు ఆదేశించామని మంజూరు కావడంతో ఈరోజు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోని వ్యాద వ్యాస శాస్త్రి, ఏడి డి రామకృష్ణ ఏఈ పి రాంబాబు ఎల్ఐ డి ఎం వి రాంబాబు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమానికి శంకరన్ చేసిన సేవలు మరువలేనివి..



**బాపట్ల, మార్చి 15 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పేద ప్రజల సంక్షేమానికి ఎస్ ఆర్ శంకరన్ చేసిన సేవలు మరువలేనివని ఏపీ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా అన్నారు. బాపట్ల కలెక్టరేట్ కు మొదటిసారిగా వచ్చిన ఆమె కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విగ్రహానికి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుభాషిని బాపట్ల తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంద కార్యకర్తలను సన్మానించిన సీఎం చంద్రబాబు నాయుడు.



తణుకు, మార్చి 15 ప్రజాజ్యోతి న్యూస్ : స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పారిశుధ్యం, పర్యావరణహితానికి కృషిచేసిన పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంద కార్యకర్తలను సన్మానించారు. పారిశుధ్యం నిర్వహణ, ప్రజలకు అవగాహన తదితర కార్యక్రమాలపై కృషిచేసిన కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం బూరిగపూడి గ్రామానికి చెందిన పాతంశెట్టి సూర్యచంద్ర, సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామ పంచాయతికి చెందిన స్వచ్ఛంద కార్యకర్త చెంబేటి బొల్లయ్య, కృష్ణా జిల్లా నాగాయలంక కు చెందిన నలుకుర్తి దివ్య, పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తున్న తూరుపుగోదావరి జిల్లా తొర్రేడుకు చెందిన గారపాటి వనజ, అంగన్వాడీ వర్కర్ గా పనిచేస్తూ మహిళలు, పిల్లలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందిస్తున్న తూర్పు గోదావరి జిల్లా పల్లకడియం గ్రామానికి చెందిన గాదం లక్ష్మి, తణుకు పట్టణంలో పారిశుధ్యం పనులలో ఉత్తమ సేవలందించిన దువ్వాపు గంగాధరరావు, బిక్కవోలు వెంకటేష్, తోలపు కమల, కొత్తపల్లి దుర్గ లను దుశ్శాలువా, మెమెంటోలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్కరించారు. వారు చేసిన సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## బిజినెస్

# వచ్చే ఆర్థిక సంవత్సరం ఐటీలో 1.5 లక్షల ఫ్రెషర్ల నియామకాలు!

ఐటీ రంగంలో మళ్లీ ఉద్యోగావకాశాలు పెరగనున్నాయని, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ప్రాంగణ నియామకాల జోరు పెంచే అవకాశాలు కన్పిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఫ్రెషర్ల నియామకాలు 1.5 లక్షల స్థాయిని దాటవచ్చని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)తో పోలిస్తే దాదాపు రెట్టింపు కావచ్చన్న అంచనాలున్నాయి. ఈ నెలాఖరుతో ముగియనున్న 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఐటీ కంపెనీల ఫ్రెషర్ల హైరింగ్ 85,000-95,000కు పరిమితం కావచ్చని రిక్రూట్‌మెంట్ సేవల సంస్థ టీమ్‌లీజ్ భావిస్తోంది. సవాళ్ల సంద్రంలో ఐటీ: ప్రస్తుతం దేశీయ ఐటీ రంగం పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ఒకవైపు సాంకేతిక పరివర్తనం.. మరోవైపు ప్రధాన ఆదాయ వనరైన ఉత్తర అమెరికా మార్కెట్లో ఐటీ వ్యయాలు తగ్గడం. ఈ రెండు కారణాల వల్ల కంపెనీలు గత ఏడాదిలో ముందు జాగ్రత్త ధోరణితో వ్యవహరించాయి. వ్యయ నియంత్రణ సాకుతో ఉద్యోగాల్లో కోతలు పెట్టాయి. ప్రాంగణ నియామకాలూ పరిమిత స్థాయిలోనే జరిగాయి. ఐటీ రంగంలో ఇప్పుడిప్పుడే హైరింగ్ మళ్లీ పెరుగుతోందని, కంపెనీలు ముఖ్యంగా ఫ్రెషర్లతో పాటు ప్రత్యేక నిపుణుల నియామకాలపై దృష్టిసారించాయని రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలంటున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ పరివర్తన నిపుణులకు డిమాండ్ పెరిగిందని టీమ్‌లీజ్ డిజిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నీతి శర్మ తెలిపారు. మళ్లీ మాంద్యం భయాలు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల వడ్డనతో అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితి పెరిగింది. యూఎస్ మళ్లీ మాంద్యంలోకి జారుకోవచ్చన్న ఆందోళనలూ




వ్యక్తమవుతున్నాయి. అమెరికాలో ఆర్థిక మాంద్యం మన ఐటీ రంగానికి ప్రతికూల పరిణామమే. కాస్త మెరుగువుతూ వస్తున్న నియమాకాల సెంటిమెంట్‌ను మళ్లీ దెబ్బతీయవచ్చని కొందరు భావిస్తున్నారు. జెనరేటివ్ ఏఐతో వచ్చిన సాంకేతిక పరివర్తన కారణంగా ఐటీ రంగంలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన వారికి భారీగా డిమాండ్ నెలకొందని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి. ఏఐ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, క్లౌడ్ సెక్యూరిటీ, క్లౌడ్ ఆర్కిటెక్ట్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ నిపుణులకు ఆకర్షణీయ పారితోషికం ఆఫర్ చేసేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని రిక్రూటింగ్ ఏజెన్సీలంటున్నాయి. ఫ్రెషర్లు కోడింగ్‌తో పాటు ఆధునిక టెక్నాలజీల్లోనూ ప్రావీణ్యం సాధించగలిగితే భారీ వేతనంతో కూడిన ఉద్యోగం దక్కించుకోవచ్చని వారంటున్నారు.

### బీమా రంగంలోకి పతంజలి

MAGMA General Insurance Limited

ప్రముఖ కార్పొరేట్, యోగా గురు రామ్‌దేవ్ బాబా తన వ్యా పార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించా రు. తాజాగా మాగ్మా జనరల్ ఇన్సూరె న్స్‌లో పతంజలి అయుర్వేద్ మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. దీంతో రామ్‌దేవ్ బాబా బీమా వ్యాపారంలోకి ప్రవేశించినట్లయ్యింది. మగ్మా జనరల్ ఇన్సూరెన్స్ కొనుగోలు తర్వాత ఆ సంస్థలో పతంజలి ప్రధాన ప్రమోటర్‌గా మారనుంది. మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్‌లో తమ వాటాను విక్రయించే ప్రధాన విక్రేతలలో సెనోటి ప్రాపర్టీస్, సెలికా డెవలపర్స్, జాగ్వార్ అడ్వైజరీ సర్వీసెస్, కేకి మిస్త్రీ, అతుల్ డిపి ఫ్యామిలీ ట్రస్ట్, షాహి స్టెర్లింగ్ ఎక్స్‌పోర్ట్స్, షాహి స్టెర్లింగ్ ఎక్స్‌పోర్ట్స్ వంటి కంపెనీలు ఉన్నాయి. మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్‌లో అధర్ పూనావాలాకు చెందిన సెనోటి ప్రాపర్టీస్ ఏకంగా 74.5 శాతం వాటాను కలిగి ఉంది. అది ఇప్పుడు పతంజలి గ్రూపునకు బదిలీ కానుంది. అయితే ఎంత మొత్తానికి కొనుగోలు ఒప్పందం జరిగిందనే విషయాన్ని ఆయా సంస్థలు వెల్లడించకపోవడం గమనార్హం. నూతన యాజమాన్యం పతంజలి అయుర్వేద్, డిఎస్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈ బీమా కంపెనీ మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నానని అదార్ పూనవల్లా పేర్కొన్నారు. తమ సంస్థలో 18,000 మంది ఏజెంట్లు, 2,000 కార్పొరేట్లు, ఫైనాన్సియల్ రంగంలో 80 సంస్థలతో కార్యకలాపాలను కలిగి ఉందన్నారు. గడిచిన ఐదేండ్లలో సగటున 26 శాతం వృద్ధిని సాధించామన్నారు.

### ఎస్‌బిఐ వడ్డీ రేట్లు తగ్గొచ్చు




రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తదుపరి ద్రవ్య పరపతి విధాన సమీక్షల్లో వడ్డీ రేట్లను తగ్గించొచ్చని ఎస్‌బిఐ రీసెర్చ్ ఎకోరాప్ తాజా రిపోర్ట్‌లో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయని విశ్లేషించింది. దాదాపు ఐదేళ్ల తర్వాత ఇటీవల ఆర్‌బిఐ నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజరు మల్హోత్రా ఆర్బీఐ గవర్నర్ ఫిబ్రవరి సమీక్షలో వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్‌బిఐ రిసెర్చ్ అంచనా వేసింది.

# మెట్రో నిర్వహణలోకి రైల్ వికాస్ నిగమ్!

ప్రభుత్వ రంగంలోని రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్) మెట్రో నిర్వహణ రంగంలోకి ప్రవేశించడానికి కసరత్తు చేస్తోంది. అంతర్జాతీయ భాగస్వాములతో జట్టు కట్టడం ద్వారా మెట్రో కార్యకలాపాలు, నిర్వహణ వ్యాపారాన్ని చేపట్టాలని యోచిస్తోన్నట్లు ఆర్‌విఎన్‌ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) ప్రదీప్ గౌర్ తెలిపారు. బెంగుళూరు మెట్రో ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ (ఒఅండ్ఎం) కాంట్రాక్టులను చేపట్టేందుకు జర్మనీకి చెందిన డ్యుయిష్ బాన్ (డిబి)తో చర్చలు జరుపుతున్నామని గౌర్ ఇటికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. భారత్‌లో మెట్రో ప్రాజెక్టుల కోసం ఒఅండ్ఎం చేపట్టేందుకు డిబి తమ కంపెనీని సంప్రదించిందన్నారు. బెంగళూరు మెట్రో కోసం ఈ భాగస్వామ్యాన్ని అంచనా వేస్తున్నామని చెప్పారు. అదే విధంగా చెన్నరు మెట్రో ప్రాజెక్టు కోసం ఒఅండ్ఎం హక్కులను



పొందేందుకు ఆసక్తి చూపుతున్నామన్నారు. ఢిల్లీ-మీరట్ ప్రాంతీయ ర్యాపిడ్ రైల్ ప్రాజెక్ట్ కోసం జర్మన్ కంపెనీ ఇప్పటికే 12 సంవత్సరాల ఒఅండ్ఎం కాంట్రాక్టును కలిగి ఉందన్నారు."మేము ఇప్పటికే ఢిల్లీలో నమోభారత్ కారిడార్‌ను నిర్వహిస్తున్నాము. దేశంలో మరిన్ని ఒఅండ్ఎం ప్రాజెక్టులు లేదా భాగస్వామ్యాల కోసం చర్చలు జరుపుతున్నాము. మెట్రో రైలు మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులలో ఆర్‌విఎన్‌ఎల్ పాల్గొంటుంది." అని గౌర్ తెలిపారు. చెన్నరు, ఇండోర్, అహ్మదాబాద్, సూరత్, నాగ్‌పూర్, పుణెలలో మెట్రో ప్రాజెక్టులను చేపట్టనున్నామన్నారు. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, యుఎఇ, టర్కీ, పెరూ దేశాల్లోనూ తమ కార్యకలాపాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తమ మొత్తం రూ.1 లక్ష కోట్ల ఆర్డర్ బుక్‌లో విదేశీ పోర్టుపోలియో వ్యాపారం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు. వీటిని మొత్తం ఆర్డర్‌లో 50 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తాము రైల్వేయేతర ప్రాజెక్టులలో ట్రాన్స్‌మిషన్ లైన్లు, సోలార్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులను కూడా కలిగి ఉన్నామన్నారు.

## స్పోర్ట్స్

# పొట్టి క్రికెట్‌కు సర్వం సిద్ధం

అభిమానులు ఎంతో అతృతతో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్ 2025కి మార్చి 22న తెరలేవనుంది. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్‌తో మెగా టోర్నీకి తెరపడుతుంది. ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్షంతో పోరుకు సిద్ధమైంది. ఇక ఆరంభం నుంచి టోర్నమెంట్‌లో ఆడుతున్నా ఒక్కసారి కూడా ట్రోఫీని సాధించడంలో విఫలమవుతూ వస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి. మూడు జట్లు కూడా కొత్త కెప్టెన్ల సారథ్యంలో బరిలోకి దిగుతున్నాయి. ఢిల్లీ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఇక బెంగళూరు సారథిగా రజత్ పటిదార్ ఎంపికయ్యారు. కొత్త




కెప్టెన్ల సారథ్యంలో ట్రోఫీని గెలుచుకోవాలని ఈ మూడు జట్లు తహతహలాడుతున్నాయి. ఇక ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా కొత్త సారథిని ఎంపిక చేసింది. ఈసారి అజింక్య రహానె కోల్‌కతా టీమ్ కెప్టెన్సీ బాధ్యతలను చేపట్టనున్నాడు. కిందటి సీజన్‌లో సారథిగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటేన్ చేసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అతను వేలం పాటలో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఎంపికయ్యాడు. పంజాబ్ టీమ్ భారీ మొత్తాన్ని వెచ్చించి శ్రేయస్‌ను సొంతం చేసుకుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ కూడా భారీ ఆశలతో కనిపిస్తోంది. మెగా వేలం పాటలో రిషబ్ పంత్ భారీ మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకుంది. అనుకున్నట్టే రిషబ్‌కే సారథ్య బాధ్యతలను అప్పగించింది. అతని కెప్టెన్సీలో లక్నో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గుజరాత్ టైటాన్స్ కూడా భారీ ఆశలతో పోరుకు సిద్ధమైంది. ఈసారి కూడా శుభ్‌మన్ గిల్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రషీద్ ఖాన్, గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, జోస్ బట్లర్ వంటి టి20 స్పెషలిస్టులు జట్టులో ఉన్నారు. మాజీ ఛాంపియన్‌లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. ఈసారి ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో రెండు జట్లు కనిపిస్తున్నాయి.

### ఢిల్లీ కెప్టెన్‌గా అక్షర్ పటేల్



ఐపీఎల్-2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ ఎవరన్న ఉత్కంఠకు తెరపడింది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తమ కెప్టెన్‌గా నియమించింది. కాగా ఢిల్లీ క్యాపిటల్స్ తొలుత కేఎల్ రాహల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయాలని భావించింది. కానీ అందుకు రాహుల్ సుముఖత చూపకపోవడంతో అక్షర్‌కు తమ జట్టు పగ్గాలను ఢిల్లీ యాజమాన్యం అప్పగించింది. ఐపీఎల్‌లలో అక్షర్ పటేల్ ఓ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుండడం ఇదే తొలిసారి. కాగా అక్షర్ 2019 నుంచి ఢిల్లీ జట్టుతో కొనసాగుతున్నాడు. ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందు రూ. 16.50 కోట్ల భారీ ధర వెచ్చించి అక్షర్‌ను ఢిల్లీ రిటైన్ చేసుకుంది. ఇక కెప్టెన్‌గా ఎంపికైన అక్షర్ పటేల్‌కు తన సహచర ఆటగాడు కేఎల్ రాహుల్‌కు అభినందనలు తెలిపాడు. "కంగ్రాట్స్ బాపు(అక్షర్ పటేల్). ఈ సరికొత్త ప్రయాణంలో మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాను. నా వంతు సపోర్ట్ మీకు ఎల్లప్పుడూ ఉంటుంది" అని రాహుల్ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చాడు. గాయపడ్డ జస్ప్రీత్ బుమ్రా ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే ఐపిఎల్ తొలి సీజన్ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఏప్రిల్ తొలి లేదా రెండో వారంలో ముంబయి జట్టుతో కలిసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎన్ని మ్యాచ్‌లకు బుమ్రా దూరంగా ఉంటాడో ఇప్పుడే చెప్పలేమని ఆ ఫ్రాంచైజీ తాజాగా ప్రకటించింది. బుమ్రా తొలి వారం ముగిశాక వస్తే.. అప్పటికీ ముంబయి ఐదు మ్యాచ్‌లు ఆడేస్తుంది. ప్లేఆఫ్స్ రేసులో వెనుకబడకుండా ఉండాలంటే వాటిలో మూడు మ్యాచుల్లోనైనా ముంబయి గెలుపొందాల్సి ఉంది. ముంబయి ఇండియన్స్ మార్చి 23న తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.

# ముంబై ఇండియన్స్‌కు భారీ షాక్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ మరో ఎనిమిది రోజుల్లో ప్రారంభం కానుంది. అయితే ఈ టోర్నమెంట్ ఆరంభానికి ముందు ముంబై ఇండియన్స్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. గాయం కారణంగా జట్టు స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు సమాచారం. సిడ్నీలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఐదో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్ను భాగంలో గాయమైంది. అప్పటి నుంచి అతను మ్యాచ్‌లకు దూరంగా.. ఎన్‌సిఎలో ఉంటూ గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఈ గాయం వల్లనే అతను ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడలేదు. అయితే గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో ముంబై ఇండియాన్స్ ఆడే తొలి మ్యాచ్‌లకు అతను దూరం అవుతాడని సమాచారం. ఏప్రిల్ మొదటి వారంలో బుమ్రా మళ్లీ జట్టుతో జత కట్టే అవకాశం ఉంది. ఆలోపు ముంబై.. చెన్నై సూపర్ కింగ్స్‌తో, గుజరాత్ టైటాన్స్‌తో, కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మూడు మ్యాచ్‌లకు బుమ్రా దూరం అయ్యే అవకాశం ఉంది. ఒకవేళ అతను పూర్తిగా కోలుకొని ఏప్రిల్‌లో జట్టులో చేరితే.. ఏప్రిల్ 4వ తేదీన లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌లో అతను ఆడతాడు.






# ఛావాకు రెండో బ్రేక్ పడింది

మూడు వారాలు ఆలస్యంగా విడుదలైనా మంచి వసూళ్లతో తెలుగు వెర్షన్ బోణీ మొదలుపెట్టిన ఛావాకు వసూళ్లు బాగానే నమోదవుతున్నా ఏదో ఒక బ్రేక్ పడుతూనే ఉంది. ఇప్పటిదాకా సుమారు పద్నాలుగు కోట్లకు పైగా గ్రాస్ వచ్చిందని ట్రేడ్ టాక్. దీని ఇండియా వైడ్ రేంజ్ కి ఇది కొంచెం తక్కువే అయినా డబ్బింగ్ అందులోనూ మరాఠీ వీరుడి కథకి టాలీవుడ్లో ఇంత ఆదరణ దక్కడం విశేషమే. అయితే రిలీజ్ టైంలో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రూపంలో కలెక్షన్లు కొంత ప్రభావితం కాగా తాజాగా కోర్ట్ చూపిస్తున్న జోరు ఛావాకు ఇంకో ప్రతిబంధకంగా మారింది. ఆడియన్స్ కి మరో ఛాయస్ దొరకడంతో షిఫ్ట్ అయిపోతున్నారు. సో ఛావా ఫైనల్ రన్ కు దగ్గరగా ఉన్నట్టే. దేశవ్యాప్తంగా ఏడు వందల కోట్లు వసూలు దాటేసిన ఈ హిస్టారికల్ డ్రామా సహస్రం అందుకుంటుందా లేదానే దాని గురించి బాలీవుడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో ఛావా ఇప్పటికీ నెమ్మదించలేదు. ముఖ్యంగా మహారాష్ట్రలో ఏకంగా పుష్ప 2ని దాటేసి సరికొత్త బెంచ్ మార్కులు సృష్టించింది. ఢిల్లీ, ముంబై సర్క్యూట్స్ లో కలెక్షన్లు స్ట్రాంగ్ గా ఉన్నాయి. తెలుగు నుంచి కనీసం ఒక యాభై కోట్ల గ్రాస్ ని నిర్మాతలు ఆశించారు కానీ ఇప్పుడది నెరవేరే సూచనలు తగ్గిపోయాయి. పాతిక కోట్లను అందుకోవడమే అచీవ్ మెంటని చెప్పొచ్చు. నెమ్మదించిన సంగతి పక్కనపెడితే ఛావాకు మార్చ్ 26 దాకా ఛాన్స్ ఉంది. మధ్యలో చెప్పుకోదగ్గ రిలీజులేం లేవు. కోర్ట్ నిలబడింది కానీ కిరణ్ అబ్బవరం దిల్ రుబాకు వస్తున్న స్పందన చూస్తుంటే దాన్ని కొంతమేరకు ఛావా వాడుకోవచ్చు. పంపిణీ చేస్తున్న గీత ఆర్ట్స్ ప్రమోషన్స్ ఆపేసింది. ఎలాగూ జనంలోకి వెళ్ళిపోయింది కాబట్టి కొత్తగా హంగామా చేయాల్సిన పని లేదన్న ఉద్దేశంతో సైలెంటయ్యింది. పరీక్షల సీజన్ కావడం కూడా ఛావాకు ఒక అడ్డంకి. పిల్లలను థియేటర్లకు దూరంగా ఉంచిన తల్లితండ్రులు తాము కూడా ఇంటికే పరిమితమయ్యారు. దీని వల్ల ఛావా రీచ్ మీద ప్రభావం పడిందన్నది వాస్తవం.


# క్లీవేజ్‌షోతో కుర్రకారుకు కిర్రెక్కిస్తున్న అలయ





# ఖైదీ 2 ఎప్పుడు రావొచ్చంటే

సౌత్ ఇండియన్ మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్ గా పేరొందిన లోకేష్ కనగరాజ్ కు మర్చిపోలేని బ్రేక్ ఇచ్చింది ఖైదీ. తెలుగులో కార్తీ మార్కెట్ కి తిరిగి జీవం పోసింది కూడా ఈ బ్లాక్ బస్టరే. కేవలం ఒక రాత్రిలో జరిగే సంఘటనలు తీసుకుని పీక్స్ హీరోయిజం చూపించిన తీరుకి ఆడియన్స్ థ్రిల్ అయ్యారు. ఏకంగా విజయ్ లాంటి స్టార్ పిలిచి మరీ ఛాన్స్ ఇచ్చాడంటే అది ఖైదీ ప్రభావమే. అందుకే ఆ క్లాసిక్ అంటే అభిమానులకు తగని మక్కువ. అయితే ఆ సినిమాలో చాలా ప్రశ్నలు మిగిలిపోయాయి. ముఖ్యంగా కార్తీ ఎందుకు జైలుకొచ్చాడనే పాయింట్. ఇవన్నీ సీక్వెల్ లో చూపిస్తానని లోకేష్ చెబుతూ వచ్చాడు.రజనీకాంత్ కూలి తర్వాత ఖైదీ 2నే మొదలవుతుందని చెన్నై వర్గాలు గతంలో ఉటంకించాయి. తాజా అప్డేట్ ప్రకారం ఇప్పుడీ సీక్వెల్ 2026 ఏప్రిల్ కి వాయిదా వేశారట. అంటే దీనికన్నా ముందు మరో సినిమా తీస్తాడానే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సూర్యతో రోలెక్స్ ఏమైనా పట్టాలు ఎక్కిస్తాడానే డౌట్ కూడా వస్తోంది. క్లారిటీ ఏంటంటే కూలి ఈ దసరా లేదా దీపావళికి రిలీజవుతుంది. ఆ తర్వాత లోకేష్ కొంచెం బ్రేక్ తీసుకుంటాడు. అంటే డిసెంబర్ దాకా అనుకుందాం. కొత్త స్క్రిప్ట్ మొదలుపెట్టినా దానికో ఆరు నెలలు పైనే కావాలి. అంటే అటు ఇటుగా ఏప్రిల్ వచ్చేస్తుంది. సో ఖైదీ 2నే నెక్స్ట్ అనే క్లారిటీ వస్తున్నట్టేగా. రోలెక్స్ కి ఇంకా చాలా టైం పడుతుంది. ఎందుకంటే రెట్రో అయిపోయింది. 45వ సినిమా ఇంకా సగమే అయ్యింది. వెట్రిమారన్ వడివాసల్ కోసం సూర్య ఎక్కువ సమయం త్యాగం చేయాల్సి ఉంటుంది. వీటి మధ్యలో రోలెక్స్ అవ్వని పని. పోనీ విక్రమ్ 2 అనుకుంటే అటు కమల్ హాసన్ కూడా బిజీగా ఉన్నారు. సో ఖైదీ 2కి రూట్ క్లియర్ గా ఉందనేది ఓపెన్ సీక్రెట్. కాకపోతే ఖచ్చితంగా ఇదే మొదలవుతుందా లేక లోకేష్ మనసు మారుతుందా అనేది వేచి చూడాలి. విపరీతమైన అంచనాలు మోస్తున్న కూలి కనక బ్లాక్ బస్టర్ అయితే లోకేష్ పేరు దేశం దాటి మారుమ్రోగడం ఖాయం.



# స్కూల్ లవ్‌స్టోరీ .. ఆకట్టుకుంటున్న ట్రైలర్

ప్రేమ కథలకు టాలీవుడ్‌లో ఎప్పుడు మంచి ఆదరణనే ఉంటుంది. డిఫరెంట్ లవ్‌స్టోరీతో వచ్చిన చిత్రాలను ఆడియన్స్ హిట్ చేస్తుంటారు. అందుకే తెలుగు తెరపై ప్రేమ కథలు వస్తూనే ఉంటాయి. త్వరలోనే మరో స్వచ్ఛమైన ప్రేమ కథ తెలుగు ప్రేక్షకుల ముందకు రానుంది. వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా “కాలమేగా కరిగింది” ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన “కాలమేగా కరిగింది” సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. “కాలమేగా కరిగింది” సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - ఫణి, బిందు విద్యార్థులుగా ఉన్నప్పటి నుంచి ప్రేమికులు. అమాయకత్వం నిండిన స్వచ్ఛమైన ప్రేమ వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. తమ ప్రేమే లోకంగా జీవిస్తుంటారు ఇద్దరు. కలహాలే లేని ఈ ప్రేమ కథను కాలం విడదీస్తే ఆ జ్ఞాపకాలు వెతుక్కుంటూ కథానాయకుడు ఫణి ప్రయాణం సాగిస్తాడు. బిందుతో కలిసి చదువుకున్న స్కూల్, తామిద్దరు మాట్లాడుకున్న ప్లేస్ లు...అన్నింటిలో ప్రేమను గుర్తుల్ని పోగేసుకుంటాడు. ఈ ప్రేమికులు తిరిగి ఎలా కలిశారు అనేది ట్రైలర్ లో ఆసక్తిని కలిగించింది. ఈ ప్లెజంట్ లవ్ స్టోరీని పొయెటిక్ గా అందంగా రూపొందించారు దర్శకుడు శింగర మోహన్. గుడప్పన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ట్రైలర్ లో ఆకట్టుకుంది.



## హిట్ 3 బుకింగ్స్ మొదలెట్టొచ్చు

కోర్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నాని మాట్లాడుతూ ఒకవేళ ఈ సినిమా నచ్చకపోతే హిట్ 3 చూడొద్దంటూ పిలుపునివ్వడం ఎంత హాట్ టాపిక్ అయ్యిందో చూశాం. ఎంత నమ్మకం ఉన్నా మరీ ఇంత పెద్ద స్టేట్ మెంట్ ఇవ్వడం ఏంటని అభిమానులు కూడా ఆశ్చర్యపోయారు. కానీ నాని కాన్ఫిడెన్స్ మరోసారి గెలిచింది. కోర్ట్ యునానిమస్ విన్నర్ గా నిలిచింది. సాధారణంగా కోర్ట్ రూమ్ డ్రామాలు టాలీవుడ్ లో ఆడిన దాఖలాలు తక్కువ. ఇప్పుడు హిలేరియస్ అంటాం కానీ అప్పట్లో చెట్టు కింద ప్లీడర్ కూడా యావరేజే. వకీల్ సాబ్ వంద కోట్లు దాటలేదు. అందుకే కోర్ట్ విజయావకాశాల మీద అనుమానాలు లేకపోలేదు.ఇప్పుడవన్నీ బద్దలైపోయాయి. కోర్ట్ బుకింగ్స్ మొదటి రోజుకు పోటీగా శని ఆదివారాలు ఎక్కువగా జరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. పోటీలో ఉన్న వాటిని తోసిరాజని బుకింగ్ ట్రెండ్స్ లో జోరు చూపిస్తోంది. ఇప్పుడు నాని నిశ్చింతగా ఉన్నాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com